ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

గుంటూరు జిల్లా వార్తలు

5

గురువారం 25 జనవరి 2024





రాజధాని రైతుల భారీ ర్యాలీ (పాత చిత్రం)



రాజధాని గ్రామాల్లో కొత్త కాంతులు

మరో మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు రానుండడంతో రాజధాని గ్రామాల్లో కొత్త వెలుగులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం మారుతుం దన్న సంకేతాలతో ఇప్పటి వరకు కోల్పోయిన సంతోషం రాజధానివాసుల్లో తిరిగి వచ్చినట్లనిపిస్తోంది. రాజధాని భూముల ధరల్లో కనిపి స్తోన్న పెరుగుదల.. నాలుగున్నరేళ్ల క్రితం ఆగిపోయిన స్థలాల క్రయ, విక్రయాలు తిరిగి తెరమీదకి రావడంతో రైతు ల్లో కొత్త ఆశలు చిగురి స్తున్నాయి. టీడీపీ, జనసేన అధినేతలు ఇరు వురూ మందడం గ్రామంలో 'భోగి సంకల్పం' చేపట్టడం.. వచ్చే ఏడాది ఇదే రాజ దానిలో సంక్రాంతి సంబరాలు అధికా రికంగా జరుపు కుంటా మని, ప్రజా రాజధాని అమరావతి నుం చే రాష్ట్ర ప్రజ లందరికీ సంక్షేమ పాలన అందిస్తానని చంద్ర బాబు చేసిన హామీ వారి స్థైర్యాన్ని పెంచింది. బంగా రంలాంటి రాజధాని ని నిర్మించు కుందాం అంటూ జనసే నాని పవన్ ఇచ్చిన హామీ వారి సంతోషాన్ని రెట్టింపు చేసింది.



మందడంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో చంద్రబాబు , పవన్‌కల్యాణ్

మొక్కవోని.. మహోద్యమం





అజరామరంగా అభివృద్ధి చెందాల్సిన అమరావతి పోరుబాటలో అలుపెరగకుండా సాగుతోంది. భూ ములు ఇచ్చి అభివృద్ధి ఫలాలను అనుభవించాల్సిన రైతులు సమరం సాగిస్తోన్నారు. గత పాలకుల కంటే మిన్నగా అమరావతిని అభివృద్ధి చేస్తామని గద్దెను ఎక్కి మూడు రాజధానులంటూ అమరావతి ని పాడుపెట్టిన వైసీపీ ప్రభుత్వంపై రైతు లు, మహిళ లు మొక్కవోని దీక్షతో మహోద్యమం చేస్తోన్నారు. రోజులు కాలగమనంలో కరిగిపోతుం డగా అన్యాయంపై రాజధాని రైతులు, బహుజనులు, కూలీలు సాగిస్తున్న సమరం అజరామరంగా సాగి పోతూనే ఉంది. పండుగలు.. పర్వదినాలు.. ఉత్సవాలు.. సంబరాలు అన్నీ దీక్షా శిబిరాల్లోనే. పోలీసుల లాఠీ లు.. కేసులు.. అరెస్టులు.. పాలకుల సూటిపోటి మాటలు.. వేధింపులకు వెరవకుండా అలుపె రగకుండా పోరు సాగిస్తున్నారు. ఎన్ని ఆటు పోట్లు.. ఆటంకాలు వచ్చినా అవిశ్రాంతంగా అమరావతి రైతులు సాగి స్తున్న పోరాటం 1500వ రోజుకు చేరింది. అమరావతి ఉద్యమాన్ని ఎలా గైనా అణచి వేయాలని పాలకుల పన్నాగాలు, కుట్రలను వమ్ము చేస్తూ అం తకంతకూ బలంగా అమరావతి ఉద్య మం ముందుకు సాగుతూనే ఉంది.

అమరావతి పోరుకు 1500 రోజులు

- రాజధాని ఉద్యమంలో మరో మైలురాయి
- లాఠీలు, మాటల తూటాలకు తలొగ్గని పోరాటం
- వేల మందిపై కేసులు, వందల మంది అరెస్టులు
- సానుకూల పరిణామాలతో రైతుల్లో కొత్త కాంతులు

గుంటూరు, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అమరావతి పోరు.. మహోజ్వల భవిష్యత్ కోసం మట్టి మనుషులు చేసిన మహా పోరాటమది. నమ్మించి గొంతు కోసిన పాలకులపై అలుపెరుగని రణమది. రైతుల త్యాగాలు, ఆత్మ బలిదానాలతో అమరావతి ఉద్యమం అజరామరంగా సాగుతూ గురువారంతో మరో మైలురాయిని చేరింది. రాజధాని రైతులు, మహిళలు, రైతుకూలీలు, దళిత బహుజనులు, మైనారిటీలు ఏకమై మొక్కవోని దీక్షతో ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్నారు. పోలీసుల నిర్బంధాలు, కవాతులు, లాఠీల కరాళ నృత్యాలు, రక్తమోడుతున్న గాయాలు.. వారి పోరాట పటిమను దెబ్బతీయలేకపోయాయి. అందుకే 1500 రోజులుగా ఆ మహా మహోద్యమం మరిచిపోలేని విజయాలతో ముందుకు సాగుతూనే ఉంది. దేశ చరిత్రలోనే ఇంత సుదీర్ఘకాలం పాటు క్రియాశీలకంగా సాగిన ఉద్యమం మరొకటి లేదంటే అతిశయోక్తి కాకపోవచ్చు. రాజధాని నిర్మాణంపై ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న వారికి 2019 డిసెంబరు 17న ముఖ్యమంత్రి జగన్ శాసన సభలో చేసిన మూడు రాజధానుల ప్రకటన భూములిచ్చిన రైతులను కుదిపేసింది. ఆ మర్నాటి నుంచే రాజధాని ఉద్యమం మొదలైంది. తొలుత రాజధాని గ్రామాలైన తుళ్లూరు, మందడం, కృష్ణాయపాలెం, ఎర్రబాలెం గ్రామాల్లో మొదలైన ఉద్యమం క్రమంగా అన్ని గ్రామాలకు విస్తరించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు సాగుతున్న రైతుల ఉద్యమానికి అధికార వైసీపీ మినహా మిగిలిన పార్టీలన్నీ సంఘీభావం ప్రకటించాయి. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్, అప్పటి బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ, సీపీఐ, సీపీఎం కార్యదర్శులు రామకృష్ణ, మధు తదితరులు రాజధాని గ్రామాల్లో పర్యటించి రైతులకు అండగా నిలిచారు. కరోనా లాక్‌డౌన్‌లోనూ రైతులు నిరసనలు, దీక్షలను కొనసాగించారు.

చరిత్రలో నిలిచిపోయేలా..

1500 రోజుల మైలురాయిని చేరిన అమరావతి మహోద్యమం రాష్ట్ర చరిత్ర లోనే కాదు, దేశ చరిత్రలోనే నిలిచిపోయే ఉద్య మంగా కీర్తిగడించింది. మహిళలు స్నానం చేస్తున్న సమయంలో స్నానపు గదులపై డ్రోన్ కెమేరాలను తిప్పడాన్ని అడ్డుకున్నందుకు 40 మందిపై కేసులు నమోదు చేసి 20 రోజులపాటు జైలుపాలు చేశారు. మొత్తం ఉద్యమ క్రమంలో 2500 మందిపై పోలీసులు అక్రమ కేసులు బనాయించారు. 1500 రోజుల ఉద్యమకాలంలో దాదాపు 250 మంది ఉద్యమకారులు అశువులు బాశారు. రెండు రోజుల క్రితం దళిత జేఏసీ నేత గడ్డం మార్టిన్ లూథర్ గుండెపోటుతో చనిపోవడం రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తొలిరోజు ఎంత బలంగా మొదలైందో నేటికీ అదే బలంతో ముందుకు సాగుతోంది.

నేడు మందడం, వెలగపూడిలో కార్యక్రమాలు

తుళ్లూరు: అమరావతినే రాష్ట్ర ఏకైక రాజధానిగా కొనసాగించాలని రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తోన్న ఉద్యమం గురువారం నాటికి 1500వ రోజుకు చేరుకున్న సందర్భంగా మందడం, వెలగపూడిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మందడం పోలేరమ్మ గుడి ఆవరణలో ఉద్యమ కార్యక్రమాలకు వేదికను ఏర్పాటు చేశారు. వెలగపూడి ధర్నా శిబిరం ఎదురుగా ఉన్న స్థలంలో మరో వేదిక ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాలకు వైసీపీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నేతలను, దళిత, ముస్లిం మైనార్టీ, రైతు సంఘాల నేతలను అమరావతి జేఏసీ ఆహ్వానించింది. రాబోయే రోజుల్లో ఉద్యమ కార్యాచరణపై నాయకులు ప్రసంగించనున్నారు. రాజధాని 29 గ్రామాలకు చెందిన ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని జేఏసీ నాయకులు పిలుపు ఇచ్చారు.

అపూర్వ ఘట్టాలు..

మూడు రాజధానుల ప్రకటనకు వ్యతిరేకంగా 2019 డిసెంబరు 19న రాజధాని రైతులు బంద్‌కు పిలుపు ఇవ్వగా వారికి మద్దతుగా గుంటూరు, విజయవాడతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు జరిగాయి. అనూహ్య స్పందనతో ప్రభుత్వం 30 యాక్ట్, 144, సెక్షన్లతో రాజధాని గ్రామాలను తన గుప్పిట బంధించింది. వందలాదిమంది పోలీసులు రాజధాని గ్రామాల్లో కవాతులు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. అయినా ఉద్యమం ఆగలేదు.

- 2020 జనవరి 3న ఉద్యమం చేస్తున్న అమరావతి మహిళలపై పోలీసులు దాడి చేశారు. దీనికి నిరసనగా రాజధాని గ్రామాలు బంద్ నిర్వహించాయి.
- 2020 జనవరి 10న దుర్గమ్మకు ముడుపులు చెల్లించుకునేందుకు వెళుతున్న మహిళలపై పోలీసులు దాడి చేశారు. గుంటూరు ఎస్పీ విజయరావు లాఠీలతో మహిళలపై విరుచుకుపడ్డాడు.
- 2020 జనవరి 20న అమరావతి జేఏసీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ ముట్టడిని భగ్నం చేయడానికి ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం చేయని ప్రయత్నం లేదు. పోరాటంలో రైతులు, మహిళలపై జరి గిన ఆకృత్యాలు అన్నీ ఇన్నీ కావు.
- 2020 ఏప్రిల్ 7న జాతీయ రహదారి దిగ్బంధనం కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేశారు.
- జూలై 4న 200వ రోజు సందర్భంగా రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాల్లో రైతులకు సంఘీభావంగా ప్రజలు దీక్షలు చేపట్టారు. 200 నగరాల నుంచి ఎన్ఆర్ఐలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.
- అక్టోబరు 12న 300 రోజు సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన రైతులకు నివాళిగా తుళ్లూరులో రాజధాని గ్రామాల రైతులు 'ఆత్మబలిదాన యాత్ర' పేర భారీ ప్రదర్శన నిర్వహించారు.
- డిసెంబరు 31న 'చలో గుంటూరు జైలు' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను పోలీసులు ఈడ్చి పారేశారు.
- 2021 జనవరి 20న 400 రోజు సందర్భంగా రైతులు చేపట్టిన 'రాజధాని సంకల్ప ర్యాలీ' నిర్వహించారు.
- 2021 నవంబరు 1 చేపట్టిన న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్ర ఉద్యమ స్వరూపాన్ని పూర్తిగా మార్చేసింది. 57 రోజుల పాటూ సాగిన ఈ సుదీర్ఘ పాదయాత్రలో రైతులు వందల మైళ్లు నడుచుకుంటూ స్వామివారి సన్నిధి చేరుకున్నారు.
- 2022 ఫిబ్రవరి 24న 800వ రోజు సందర్భంగా రాజ ధాని రైతులు అమరావతి ప్రజాదీక్ష పేరుతో దీక్ష చేపట్టారు. 24 గంటల నిరసన దీక్షలో 800 మంది, 12 గంటల దీక్షలో 2000 వేల మంది పాల్గొని నిరాహార దీక్ష చేశారు.
- 2022 సెప్టెంబరు 12కి అమరావతి ఉద్యమం మొదలై వెయ్యి రోజులు పూర్తయింది. ఆ సందర్భంగా అమరావతి టూ అరసవిల్లి పేరిట 630 కిలో మీటర్ల మేర మహాపాదయాత్రకు రైతులు శ్రీకారం చుట్టారు. పోలీసుల నిర్బంధాలు, వైసీపీ మూకల దౌర్జన్యాలను ఎదుర్కొంటూ రైతులు పాదయాత్ర కొనసాగించారు.
- 1300 రోజుకు చేరిన సందర్భంగా 2023 జూలై 9న అమరావతి రాజధాని ఐక్య కార్యచరణ సమితి, అమరావతి పరిరక్షణ సమితి సంయుక్తంగా 'నాలుగేళ్ల నరకంలో నవనగరం' కార్యక్రమం నిర్వహించారు.
- అక్టోబరు 17 నాటికి 1400 రోజులకు చేరింది. ఆ సమయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ కేసుల్లో అరెస్టై రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉన్నారు. దీంతో రైతులు రాజధాని నిర్మాణం కోసం, రాజధాని సృష్టికర్త చంద్రబాబు విడుదల కోసం తుళ్లూరు దీక్షా శిబిరంలో గాయత్రి, గణపతి, నవగ్రహ, కాల భైరవ, చండీ హోమాలు నిర్వహించారు.



మూడు రాజధానుల జీవో ప్రతులను తగలబెడుతూ..





రాజధాని మహిళలపై లాఠీచార్జి చేస్తున్న పోలీసులు



రైతుల జలదీక్ష



అమరావతి మహిళల పోస్టు కార్డుల ఉద్యమం




పొలాలు ఇచ్చిన రైతులపై లాఠీ ప్రయోగిస్తూ...

ఓటుకు సాటి మరొకటి లేదు

- నేడు 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం
- జిల్లావ్యాప్తంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

గుంటూరు, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలకు ముందు జరగబోతున్న 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఏటా జనవరి 25న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ ఈ సంవత్సరం ప్రత్యేకతని సంతరించుకొన్నది. ఓటుకు సాటి మరొకటి లేదు... నేను కచ్చితంగా ఓటు వేస్తా ను అన్న నినాదంతో ఈ ఏడాది జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరగబోతున్నది. ఇప్ప టికే పాఠశాలలు, కళాశాలల్లో వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. గురువారం ర్యాలీలు, సభలు నిర్వహించాలని ఈసీ జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఓటర్ల విషయానికి వస్తే జిల్లాలో 17 లక్షల 72 వేల 22 మంది ఇప్పటి వరకు నమోదయ్యారు. వీరిలో పురుషులు 8,55,262, మహిళలు 9,13,852, ట్రాన్స్ జెండర్లు 191, ఎన్ ఆర్ఐలు 930, సర్వీసు ఓటర్లు 1787 మంది ఉన్నారు. మహిళలు ఎక్కువగా ఏ పార్టీ వైపు మొగ్గు చూపితే ఆ పార్టీకే విజయం వరిస్తుం దనేది సుస్పష్టం.



ఇవేం ప్రశ్నలు

- పందులున్నాయా.. కుక్కలున్నాయా?
- కులగణనలో వలంటీర్ల ప్రశ్నలపై ఆశ్చర్యం
- పనిలో పనిగా ప్రజల ఆస్తి వివరాల సేకరణ
- సచివాలయ సిబ్బంది ప్రశ్నలతో విస్తుపోతున్న ప్రజలు
- ఎన్నికల తరుణంలో సమగ్ర డేటా సేకరణపై అనుమానాలు

గుంటూరు, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): మీకు పందులున్నాయా.. ఎన్ని కుక్కలున్నాయి.. గేదెలు.. గొర్రెలు.. ఇతర పశువులు ఏమన్నా ఉన్నాయా.. అని వలంటీర్ల లెక్కలు తీస్తున్నారు. జీవాలు, కుక్కలు, పశువుల లెక్కలు ఎందుకు తీస్తున్నారో తెలియదు. సరే ఇదేమన్నా పశువుల గణనా అంటే కాదు.. కులగణన సర్వే జరుగుతుంది. కులగణన సర్వేలో పశువులు, కుక్కల వివరాలు ఎందుకో ఎవరికీ అర్థం కావడంలేదు. కులగణనలో పశువుల సంఖ్యకి సంబంధం ఏమిటో వైసీపీ ప్రభుత్వానికే తెలియాలి. స్మార్ట్‌ఫోన్‌లో సర్వే యాప్ లోడ్ చేసుకుని ఇంటింటికి వస్తోన్న వలంటీర్లు, సచివాలయాల సెక్రటరీలు అడుగుతున్న ప్రశ్నలతో ప్రజలు విస్తుపోతున్నారు. సర్వేలో 13వ ప్రశ్నకు సంబంధించి మీ కుటుంబానికి గేదె/ఆవు/ఎద్దులు ఎన్ని ఉన్నాయి, గొర్రె/మేకలు, పందులు, కోళ్లు, ఇతరాలు ఉన్నాయా అని ప్రశ్నిస్తున్నారు. కొన్ని ప్రశ్నలకు పౌరుల సమాధానంతో పని లేకుండా వలంటీర్లే టిక్కులు కొట్టేస్తున్నారు. వ్యవసాయ, నివాస భూమి విస్తీర్ణం, వృత్తి, విద్యార్హత, మతం, రేషన్ కార్డు, వైవాహిక స్థితిని కూడా అడుగుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు మరి కొద్ది రోజుల్లో జరగబోతున్న ప్రస్తుత తరుణంలో వలంటీర్ల ద్వారా సమగ్ర డేటాని సేకరిస్తుండటంపై అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. జిల్లా వ్యాప్తంగా కులగణన ఇప్పటికే ప్రారంభమైంది. అన్ని పనులను పక్కన పడేసి వలంటీర్లు, సచివాలయాల సెక్రటరీల ద్వారా ఈ ప్రక్రియని ప్రభుత్వం పూర్తి చేయిస్తోన్నది. ఈ నెల 28వ తేదీ లోపు కులగణన పూర్తి కావాలని ఆదేశాలు జారీ చేసింది. అలానే పూర్తి చేసిన సర్వే పరిశీలనని ఫిబ్రవరి 15వ తేదీ నాటికి ముగించాలని పేర్కొన్నది. వలంటీర్ల ఫోన్లకు యాప్ లోడింగ్ చేసి ఇంటింటికి పంపుతున్నది. ఒక్కో సచివాలయ కార్యదర్శికి 200 ఇళ్లు కేటాయించింది. తొలుత వలంటీర్ వెళ్లి సంబంధిత కుటుంబంలో ఎవరో ఒకరితో ఈకేవైసీ చేసి సర్వే ఫారంని ఆన్‌లైన్‌లో నింపుతారు. దానిని వలంటీర్, ఆ తర్వాత సచివాలయ కార్యదర్శి వేలిముద్ర వేసి ఆమోదిస్తున్నారు.



కులగణన సర్వే నిర్వహిస్తున్న సచివాలయాల సెక్రటరీలు, వలంటీర్లు

సర్వేలో మొత్తం 13 ప్రశ్నలు

సర్వేలో మొదటి 10 ప్రశ్నలు కుటుంబ ఐడీ, జిల్లా పేరు, కోడ్, మండలం, పంచాయతీ, నివాస ప్రాంతం పేరు, వార్డు సంఖ్య, కుటుంబ పెద్ద పేరు, కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం, కుటుంబ సభ్యుల సంఖ్య, ప్రస్తుత చిరునామా, ఇంటి కేటగిరి ఉన్నాయి. ఆ తర్వాత వ్యక్తిగత మరుగుదొడ్డి, కుళాయి కనెక్షన్ గురించి అడుగుతున్నారు. 13వ ప్రశ్నలో పశువుల సంఖ్య చెప్పమంటున్నారు. అలానే వంట గ్యాస్ గురించి కూడా అడుగుతున్నారు. ఇక విభాగం-2లో వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నారు. జీవనస్థితి, లింగం, వైవాహిక స్థితి, కులం, ఉపకులం, మతం, రేషన్‌కార్డు, విద్యార్హత, వృత్తి, ఆస్తి వివరాలను చెప్పమంటున్నారు. కొన్ని ప్రశ్నలు ఇబ్బంది కలిగించేవిగా ఉండటంతో చాలా మంది నిరాకరిస్తున్నారు. అయినప్పటికీ వలంటీర్లు వారికి తోచిన విధంగా టిక్కులు కొట్టేస్తున్నారు. ఈ డేటాకి ఎలాంటి గోప్యత, భద్రత లేదు. రేపు ఎన్నికల సమయంలో దీనిని అధికార వైసీపీ దుర్వినియోగం చేసే అవకాశం లేకపోలేదన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

అయోధ్య రైలుపై అనిశ్చితి

- అందుబాటులోకి రాని టిక్కెట్ల బుకింగ్
- ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌ను శోధిస్తున్న ప్రయాణికులు

గుంటూరు, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అయోధ్యధాంకి రైల్వే శాఖ ప్రకటించిన ప్రత్యేక రౌండ్ ద ట్రిప్ రైలుపై అనిశ్చితి నెలకొన్నది. గత శనివారమే ఈ రైలుని రైల్వే శాఖ ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు రిజర్వేషన్ టిక్కెట్ల బుకింగ్‌ని ప్రారంభించలేదు. అటు ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, ఇటు పీఆర్ఎస్ కౌంటర్లలోనూ ఓపెన్ కాలేదు. ఈ విషయం తెలియక యాత్రికులు నిత్యం పీఆర్ఎస్ కౌంటర్లకు వెళ్లి క్యూలైన్లలో నిల్చుని తీరా ఇంకా బుకింగ్ ఓపెన్ కాలేదని తెలుసుకుని నిరాశకు లోనౌతున్నారు. కనీసం ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ ద్వారా అయినా బుకింగ్స్ ఓపెన్ చేస్తారేమోనని తరిచితరిచి చూస్తున్నారు. ఇప్పటివరకు ఈ రైలుపై ఒక స్పష్టత లేకపోవడంపై విమర్శలు వ్యక్తమౌతున్నాయి. అయోధ్యలో బాలరాముడి ఆలయాన్ని సందర్శించేందుకు యాత్రికుల సౌకర్యార్థం ఈ నెల 31న గుంటూరు - అయోధ్యధాం - గుంటూరు రైలు (07215)ని నడపనున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. వచ్చే బుధవారం మధ్యాహ్నం 1 గంటకు బయలుదేరే ఈ రైలు శుక్రవారం ఉదయం 10.35కి అయోధ్యధాంకి చేరుకుని ఫిబ్రవరి 3 శనివారం రాత్రి 7.55కి తిరుగు ప్రయాణమై 5వ తేదీ సాయంత్రం 5.45కి గుంటూరుకు రావాల్సి ఉంటుంది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం పూర్తి అయి భక్తుల సందర్శనకు అనుమతి ఇచ్చిన దృష్ట్యా చాలామంది అయోధ్యకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ప్రతీ సోమవారం విజయవాడ నుంచి వెళ్లే రెగ్యులర్ వీక్లీ రైలులో మే నెల వరకు టిక్కెట్లు బుకింగ్ అయిపోవడంతో రైల్వే శాఖ ప్రకటించిన ఈ ప్రత్యేక రైలు కోసం ఎదురు చూస్తు న్నారు. సహజంగా రైల్వే శాఖ ఏదైనా రైలు ప్రకటించిన మరుసటి రోజు నుంచే ఐఆర్‌టీసీ/పీఆర్ఎస్ కౌంటర్లలో టిక్కెట్ల బుకింగ్ ప్రారంభిస్తుంది. ఒకవేళ ఐఆర్‌సీటీసీ మాత్రమే ఈ రైలుని నిర్వహించేటట్లు అయితే ఆ సంస్థ సైట్/యాప్‌లో టిక్కెట్‌ల బుకింగ్ అందుబాటులోకి వస్తుంది. అయితే ఇప్పటివరకు ఎలాంటి బుకింగ్ ప్రారంభం కాకపోవడంపై యాత్రికులు అయోమయానికి గురౌతున్నారు. తక్షణమే రైల్వే శాఖ దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.




యరపతినేని, టీఎన్‌టీయూసీ నేతలను సత్కరిస్తున్న కార్మిక సంఘ నేతలు

టీడీపీతోనే కార్మికవర్గానికి ఉజ్వల భవిష్యత్తు

● మాజీ ఎమ్మెల్యే యరపతినేని ● కార్మిక చైతన్య బస్సు యాత్రకు ఘన స్వాగతం

పిడుగురాళ్ల, జనవరి 24: టీడీపీతోనే కార్మికులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, వైసీపీ ఇసుక పాలసీతో రాష్ట్రంలో లక్షలాది మంది కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని, కొవిడ్ సమయంలో ఏ ఒక్క కార్మిక కుటుంబాన్నీ వైసీపీ ప్రభుత్వం ఆదుకోలేదని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. కార్మికచైతన్య బస్సుయాత్ర బుధవారం పిడుగురాళ్ల పట్టణానికి చేరకోగా అక్కడి షాదీఖానాలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ రాష్ట్రంలో 12 లక్షలకు పైగావున్న కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు, పథకాలు అందటం లేదన్నారు. పిడుగురాళ్లలో టీఎన్‌టీయూశ కార్యాలయానికి 10 సెంట్లు స్థలాన్ని కేటాయించడంతో పాటు నిర్మాణానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని కూడా అందజేస్తానని యరపతినేని తెలిపారు. అదేవిధంగా కార్మికులకు చంద్రన్న బీమా ద్వారా రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు ప్రయోజనం పొందేలా చేస్తామన్నారు. నియోజకవర్గంలో వున్న కార్మికుల కుటుంబాలకు బీమా సొమ్మును తానే సొంతంగా చెల్లిస్తానని యరపతినేని తెలిపారు. ఆటోనగర్ ఏర్పాటుతో పాటు సొంత ఇల్లు మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామరాజు మాట్లాడుతూ టెక్కలి నుంచి కుప్పంవరకు కార్మిక చైతన్య బస్సుయాత్ర సాగుతుందన్నారు. సమావేశంలో లెనిన్‌బాబు, రెంటపాళ్ల శ్యామ్, చంద్రశేఖర్, బాషా, మందా దుర్గారావు, యడవల్లి కొండలు, పాండురంగ శ్రీను, సర్వేశ్వరరావు, కామిశెట్టి రమేష్, వడ్డవల్లి సాంబశివరావు, దూదేకుల ఖాసిం, సయ్యద్ అమీర్అలి, వీరాస్వామి, కనిగిరి శ్రీను, తంగెళ్ల శ్రీనివాసరావు, తదితర నేతలు పాల్గొన్నారు.

టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీలో పలువురికి స్థానం

గుంటూరు, జనవరి 24(ఆంధ్రజ్యోతి): టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీలో ఉమ్మడి గుంటూరుజిల్లాలోని పలువురు నేతలకు స్థానం దక్కింది. గుంటూరు తూర్పు నుంచి గుడిమెట్ల దయారత్నం, వేమూరు నుంచి బోరుగడ్డ వెంకటరావు, రేపల్లె నుంచి దున్నా సంగీతరావు, సత్తెనపల్లి నుంచి పంచల నాగేశ్వరరావు, పల్లె యస్రాయిమ్, శనగపూల నరసింహారావు, మంగళగిరి నుంచి బొంతల హరిదాసు, ఈపూరి ఇస్మాయిల్(పెద్దబ్బాయి), బొక్క నాగరాజు, ప్రత్తిపాడు నుంచి లింగంగుంట్ల ఆదాంలకు రాష్ట్ర కమిటీలో స్థానం దక్కింది.

బీసీ సెల్ రాష్ట్ర కమిటీలో సత్తెనపల్లికి చెందిన బాతుల వెంకట స్వామి, బాతుల అప్పారావు,తెనాలి నుంచి ఉప్పలపాటి మారుతి వెంకట లింగం, పెదకూరపాడు నుంచి నండూరి వెంకటస్వామి రాజులకు స్థానం దక్కింది.

వీరయ్యచౌదరి ఆశయాలకు వారసులం


చింతలపూడిలో ఎన్టీఆర్, వీరయ్య చౌదరికి నివాళులు అర్పిస్తున్న నరేంద్ర కుమార్, రామాంజనేయులు తదితరులు

● మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్
● పొన్నూరులో డీవీసీ వర్ధంతి కార్యక్రమాలు

పొన్నూరుటౌన్, జనవరి24: ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి వదిలి వెళ్లిన అశేష ప్రజాభిమానానికి, ఆశయాలకు వారసులుగా పనిచేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. బుధవారం పొన్నూరు, చేబ్రోలు మండలాలో మాజీ మంత్రి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చింతలపూడి గ్రామంలోని స్మృతి వనం వద్ద ఆయన సతీమణి ధూళిపాళ్ళ ప్రమీలదేవి, కుమారుడు నరేంద్ర కుమార్, జ్యోతిర్మయి దంపతులు వీరయ్య చౌదరికి నివాళులు అర్పించారు. గ్రామంలోని ధూళిపాళ్ళ వీర్యచౌదరి, ఎన్టీఆర్ విగ్రహాలకు, నరేంద్ర కుమార్, ప్రత్తిపాడు టీడీపీ ఇన్‌చార్జి బి.రామాంజనేయులు ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం నిడుబ్రోలు, పొన్నూరు పట్టణ, నారాకోడూరు, చేబ్రోలు, పశుదాణా కర్మాగారం, డీవీసీ హాస్పటల్, సంగం డెయిరీలో వీరయ్య చౌదరి వర్ధంతి వేడుకలు జరిగాయి. టీడీపీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశంలో క్షీర విప్లవ సారధి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరేనన్నారు. సంగం డెయిరీ బలోపేతానికి కృషి చేశారన్నారు. త్వరలోనే తెలంగాణలోని మిర్యాలగూడలో నూతన ప్లాంట్‌ను ఆరంభిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీవీసీ హాస్పటల్ ఎండీ ధూళిపాళ్ళ జ్యోతిర్మయి, సంగం డెయిరీ ఎండీ పి.గోపాళ్ల కృష్ణ, పాలకవర్గ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరావతి రైతుల త్యాగం ఎనలేనిది

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట అర్బన్, జనవరి 24: ఆంధ్రుల ఆశల సౌధం, ప్రజా రాజధాని అమరావతి ఉసురు జగన్‌కు తగలక పోదని, మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం చిలకలూరి పేటలోని నివాసంలో ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడుతూ అమరావతి ఉద్యమం 1500 రోజులకు చేరిన సందర్భంగా వారికి సంఘీభావం ప్రకటిస్తూ మరికొన్ని రోజుల్లో రాష్ట్రానికి పట్టిన జగన్ శని వదిలిపోవటంతో పాటు అమరావతికి మంచిరోజులు రానున్నాయన్నారు. రాష్ట్రం కోసం, రేపటి తరం భవిష్యత్ కోసం చంద్రబాబు ఒక్క పిలుపుతో 33వేల ఎకరాల బంగారు భూములను రాజధానికి ఇచ్చిన రైతుల త్యాగాలను స్వార్థ రాజకీయాలకు జగన్ బలిపెట్టారన్నారు. అమరావతిపై టీడీపీ-జనసేన కూటమి విధానం ఇప్పటికే స్పష్టంగా ప్రకటించామని, తమ ఉమ్మడి ప్రభుత్వం రాగానే అమరావతిని అద్భుతంగా తీర్చిదిద్దుతామని హామీఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసీపీకి ఒక్క సీటు కూడా రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలు, టీడీపీ-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈ విషయం ముందే గ్రహించి అధికార పార్టీ వైసీపీ తరుపున పోటీ చేయటానికి కూడా ఎవ్వరూ సాహసం చేయటం లేదన్నారు.

గుంటూరు సర్కిల్ ఎస్‌ఏవోగా రామిరెడ్డి

గుంటూరు, జనవరి 24: ఏపీ సీపీడీసీఎల్ గుంటూరు సర్కిల్ సీనియర్ అకౌంట్స్‌ఆఫీసర్ (ఎస్ఏవో)గా పాశం రామిరెడ్డి మరోసారి నియమితులయ్యారు. ప్రస్తుతం ఎస్ఏవోగా వ్యవహరిస్తున్న సుబ్బారావు ఒంగోలు సర్కిల్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు సీపీడీసీఎల్ ఇన్‌ఛార్జ్ సీఎండీ సంతోషరావు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రామిరెడ్డి గుంటూరు సర్కిల్ ఎస్ఏవోగా పనిచేస్తుండగా గుణదలలోని ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఎస్ఏవోగా బదిలీపై వెళ్లారు. తాజాగా మళ్లీ మాతృస్థానం గుంటూరుకు బదిలీపై వచ్చారు. బదిలీ ఉత్తర్వులు వెలువడిన వెంటనే సుబ్బారావు రిలీవ్ అయ్యారు.


కొలిమి కార్మికునితో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

వైసీపీ పాలనలో ప్రజలపై మోయలేని భారం

● మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

కొల్లిపర,జనవరి 24: రాష్ట్రంలో పేద ప్రజలపై మోయలేని బారాన్ని సీఎం జగన్మోహన్‌రెడ్డి మోపుతున్నారని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రజాయాత్రలో భాగంగా బుధవారం మండలంలోని దావులూరిపాలెం, కొత్తబొమ్మువానిపాలెం, కొల్లిపర శ్రీవీరభద్రస్వామి కాలనీల్లో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటికి పన్ను, ఇంటిలో ఊడ్చిన చెత్తకు పన్ను, మంచినీటికి పన్ను, విద్యుత్ ఛార్జీలు పెంపు ఇలా రకరకాల పన్నులు పెంచి పేదలపై పెనుభారం మోపినట్లు తెలిపారు. వైసీపీ పరిపాలనలో ఏ ఒక్కరూ సంతోషంగాలేరన్నారు. పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇచ్చారేగాని గృహాలు నిర్మించుకోవాలంటే అనేక అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. కొలిమి కార్మికులతో మాట్లాడుతూ వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు ఆళ్ళ వీరారెడ్డి, గుదిబండి గోవర్ధనరెడ్డి, ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, ఆరే శేఖర్, ఆరిమండ వెంకటరెడ్డి, బొల్లు యోగానంద చటర్జీ, దాసరి నరసయ్య, కొల్లి కోటిరెడ్డి, బొంతు చంద్రిక, ఉప్పాల రమేష్‌రెడ్డి, తాతా అంజనేయులు, షేక్ రఫీ, పాల్గొన్నారు.

జగన్‌కు ఎవ్వరూ ఓటు వేయరు

● టీడీపీ సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, జనవరి 24: గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ సారి ఓటర్లు ఎవ్వరూ ఓటు వేయరని టీడీపీ సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి విదేశీ విద్య పథకాన్ని సక్రమంగా అమలు చేయక పోవటం వల్ల ఎంతోమంది నిరుద్యోగ యువత తమ భవిష్యత్‌లను కోల్పోయారన్నారు. అంబే ద్కర్ విదేశీ విద్య పథకాన్ని జగనన్న విదేశీ విద్యా పథకంగా మార్చి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు తీవ్ర అవమానం చేశారని అన్నారు. విదేశాలకు వెళ్ళి ఉన్నత చదువులు చదుకొని మంచి ఉద్యోగాలు చేయాలనుకున్న యువత కలలను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఎవ్వరూ కూడా జగన్‌కు ఓటు వేయరని తేలి పోయిందన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి

గుంటూరు, జనవరి 24 : గుంటూరు నల్లపాడు స్టేషన్ పరిధిలోని ఇన్నర్ రింగ్‌రోడ్డులో ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ ఇరగదల బ్రహ్మం (35) మృతి చెందాడు. బుధవారం సాయంత్రం నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు నుంచి ఆటోనగర్ వెళ్ళురోడ్డులో సోనోవిజన్ షోరూం సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. ఆటోనగర్ వైపు నుంచి చిల్లీస్ వైపు వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడగా ట్రాక్టర్ నడుపుతున్న పేరేచర్లకు చెందిన ఇరగదల బ్రహ్మం అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తమ్ముడు తిరుపతయ్య ఫిర్యాదు మేరకు నల్లపాడు ఎస్ఐ జేత్యా నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బ్రహ్మం పేరేచర్లలో ట్రాక్టర్ నడుపుకుని జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

1,13,746 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 1,16,066 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,13,746 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకా యార్డు ఆవరణలో 64,339 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు తెలిపారు. వివిధ రకాల మిరప కాయలకు ధరలు ఈ విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	20000
నెంబరు. 5	9000	18500
273	9000	18000
341	9000	19000
4884	12500	19500
సూపర్ 10	14300	18000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20500
బ్యాడిగి	9500	20000
దేవనూరు డీలక్స్	10000	20000
తెల్లకాయలు	5000	13000

శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానం, కోటప్ప కొండ క్షేత్రము
నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా

బహిరంగవేలం, టెండర్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన


పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానమునకు సంబంధించి **2024 మహాశివరాత్రి మరియు 2024-2025** ఆర్థిక సంవత్సరమునకు వివిధ ఐటములకు హక్కులు పొందుటకుగాను బహిరంగవేలం, టెండర్ మరియు - ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా **ది. 06-02-2024 మంగళవారం ఉదయం గం. 11.00** లకు కొండక్రింద దేవస్థానం కార్యాలయము వద్ద డిపార్టుమెంటు అధికారుల సమక్షమున బహిరంగ వేలం, టెండర్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ నిర్వహించబడును.

ఇతర వివరములకు వెబ్‌సైట్‌లో **www.apeprocurement.gov.in** లాగిన్ అవ్వండి. మరిన్ని వివరములకు మరియు షరతులకు దేవస్థానము కార్యాలయము పనివేళలలో సంప్రదించగలరు.

కోటప్పకొండ క్షేత్రము ది. 24-01-2024	వ్యవస్థాపక ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి	కార్యనిర్వహణాధికారి

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది

● కలెక్టర్ లోతేటి శివశంకర్



కొండవీడుకోటలోని బురుజుపై ఓటరు దినోత్సవ అవగాహన బ్యానర్‌ను ప్రదర్శిస్తున్న కలెక్టర్ శివశంకర్ తదితరులు

కొండవీడుకోట (యడ్లపాడు), జనవరి26: ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా తమఓటుహక్కును వినియోగించుకోవాలని పల్నాడుజిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ కోరారు. మండలంలోని కొండవీడుకోటలో బుధవారం ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా గుంటూరుకు చెందిన ట్రెక్కింగ్ బృందం సభ్యులతో కలసి అధికారులంతా సమీపంలోని కొండపై ఉన్న బురుజుపైకి ట్రెక్కింగ్ నిర్వహించి ఓటరు దినోత్సవ బ్యానర్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఓటు హక్కు వినియోగించుకునే వారు 85 శాతం ఉండగా, పట్టణాల్లో అది 5 నుంచి 10శాతం తక్కువగా ఉంటున్నదన్నారు. ఓటు హక్కు నమోదు, వినియోగంపై యువతలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. 18 ఏళ్ళు నిండిన వారంతా ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖాధికారి రామచంద్రరావు, కొండవీడుకోట అబివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి, అదికారులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదులో అలసత్వం.. వీఆర్వోపై చర్యలు

చేబ్రోలు, జనవరి24: చేబ్రోలు మండలం, శేకూరు గ్రామంలో ఎన్నికలు విధులు, శాఖాపరమైన అలసత్వం వహించిన బీఆర్వో మద్దు బాబుపై చర్యలు తీసుకొన్ని కలెక్టర్‌కు అటాచ్ చేసినట్లు తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ బుధవారం తెలిపారు. శేకూరు గ్రామంలో 76వ పోలింగ్ బూత్‌లో ఆరు కొత్త ఓట్ల నమోదులో ఒకే తండ్రి పేరు నమోదు చేసిన అంశంపై విచారణ నిర్వహించిన నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. ఈ తప్పను సరిదిద్ది ఫిబ్రవరి నెలలో విడుదల చేసే అనుబంధ ఓటరు జాబితాలో ప్రచురించనున్నట్లు చెప్పారు. అలాగే 124వ బూత్‌లో మృతుల ఓట్లను జాబితాలో తొలగించినట్లు తెలిపారు.

రాష్ట్రానికి ద్రోహం చేసిన సీఎం జగన్‌రెడ్డి

● మూడు రాజధానుల ప్రకటనతో కనుమరుగైన అభివృద్ధి
● 1499వ రోజుకు చేరుకున్న ఆందోళనలు


వెంకటపాలెం ధర్నాశిబిరంలో నినాదాలుచేస్తున్న మహిళలు

తుళ్లూరు జనవరి24: రాజధాని అమరావతి నిర్మాణాన్ని విస్మరించి రాష్ట్రానికి, ఐదు కోట్ల మంది ప్రజలకు సీఎం జగన్‌రెడ్డి ద్రోహం చేశారని రాజధానికి 33 వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు ఆరోపించారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు బుధవారం నాటికి 1499వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ధర్నా శిబిరాల నుంచి పలువురు రైతులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని ఎక్కడా.. అనే మీమాంసలో ఉండి పెట్టుబడిదారులు కంపెనీలు పెట్టేందుకు ముందుకు రావటం లేదన్నారు. అదే అమరావతి రాష్ట్ర ఏకైక రాజధానిగా అభివృద్ధి కొనసాగుతుంటే, ప్రతి కంపెనీ రాష్ట్రం వైపు చూసేద న్నారు. లక్షల కోట్ల రాష్ట్ర సంపదను సీఎం జగన్‌రెడ్డి మూడు ముక్కల ఆటతో ఆవిరి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. హైకోర్టు చెప్పినా వినిపించుకోకుండా జగన్‌రెడ్డి మొండివైఖరి ప్రదర్శించటం సరికాదన్నారు. ఎప్పటికైనా అమరావతే రాష్ట్ర ఏకైక రాజధాని అని స్పష్టం చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం, రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111, 119, 130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
భారతీనగర్ బ్రాంచి : సర్వీస్ రోడ్డు, భారతీనగర్, విజయవాడ - 520008

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భారతినగర్ బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002తో చదవబడిన సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తమును కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భారతినగర్ బ్రాంచి వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 14-02-2024న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ వేలం ప్రారంభానికి ముందు

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ కోయ విష్ణు మహేశ్వరరావు, తండ్రి : కె. వెంకటేశ్వరరావు, డి.నెం. 33-16, దుర్గ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 102, బారిస్టర్ వీధి, అనిల్ ఎస్టేట్ దగ్గర, సీతారాంపురం, విజయవాడ-520002. 2) శ్రీ ముసులూరి సురేష్, తండ్రి : ముసులూరి రమేష్ బాబు, డి.నెం. 48-11/8-10, దుక్కిపాటి పూర్ణ చంద్రరావు వీధి, కరెన్సీ నగర్, విజయవాడ - 520008.
బకాయి మొత్తం : ది. 31-03-2021 నాటికి రూ. 63,95,020.86 (అక్షరాలా అరవై మూడు లక్షల తొంభై ఐదు వేల ఇరవై రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) ది. 01-04-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : శ్రీ కోయ విష్ణు మహేశ్వరరావు గారి పేరిట రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 331/2017, తేది : 02-02-2017.
శ్రీ కోయ విష్ణు మహేశ్వరరావు గారి పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, కోసూరు సబ్ రిజిస్టర్, అచ్చంపేట మండలం, చిగురుపాడు గ్రామం & పంచాయితీ, డి.నెంబర్లు : 5-సిఐడి1, 5-సిఐడి2ఏ, 5-సిఐడి2బి1, ఎల్‌పి నెం. 8/2016/గుంటూరు, ప్లాట్ నెంబర్లు : 53, 54, 59, 60, 61 & 62 నందు 1177.76 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము.
ఐటమ్ నెం. 1 : ప్లాట్ నెం. 53 నందు 222.22 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 6 - 40అ॥, **దక్షిణం :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 50 అ॥, **పడమర :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 40 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 54 - 50అ॥,
ఐటమ్ నెం. 2 : ప్లాట్ నెం. 54 కి చెందిన 183.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 61-33 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 53 - 50 అ॥, **పడమర :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 33 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 55 - 50 అ॥.
ఐటమ్ నెం. 3 : ప్లాట్ నెం. 59 కి చెందిన 183.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 33 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 60 - 50 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 56 - 33 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 58 - 50 అ॥.
ఐటమ్ నెం. 4 : ప్లాట్ నెం. 60 కి చెందిన 183.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 33 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 61 - 50 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 55 - 33 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 59 - 50 అ॥.
ఐటమ్ నెం. 5 : ప్లాట్ నెం. 61 కి చెందిన 183.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 33 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 62 - 50 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 54 - 33 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 60 - 50 అ॥.
ఐటమ్ నెం. 6 : ప్లాట్ నెం. 62 కి చెందిన 222.22 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 40 అ॥, **దక్షిణం :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 50 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 53 - 40 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 61 - 50 అ॥.

రిజర్వు ధర : రూ. 21,20,000/-	ధరావత్తు : రూ. 2,12,000/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

2) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : శ్రీ ముసులూరి సురేష్, తండ్రి : ముసులూరి రమేష్ బాబు, డి.నెం. 48-11-/8-10, దుక్కిపాటి పూర్ణచంద్రరావు వీధి, కరెన్సీ నగర్, విజయవాడ - 520008. **ముసులూరి సురేష్,** తండ్రి : రమేష్‌బాబు, డి.నెం. 4-35, ఐరుకుపాలెం, ముప్పాళ్ళ, గుంటూరు, ఏపి-522403. **హామీదారు : శ్రీ కోయ విష్ణు మహేశ్వరరావు,** తండ్రి : కె. వెంకటేశ్వరరావు, డి.నెం. 33-16, దుర్గా రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 102, బరిస్టార్ వీధి, అనిల్ ఎస్టేట్స్ దగ్గర, సీతారాంపురం, విజయవాడ - 520002
బకాయి మొత్తం : ది. 31-03-2021 నాటికి రూ. 64,21,496.86 (అక్షరాలా అరవై నాలుగు లక్షల ఇరవై ఒక్క వేయి నాలుగు వందల తొంభై ఆరు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) ది. 01-04-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 328/2017, తేది : 02-02-2017,
శ్రీ ముసులూరి సురేష్ గారి పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, కోసూరు సబ్ - రిజిస్ట్రార్, అచ్చంపేట మండలం, చిగురుపాడు గ్రామం & పంచాయితీ వద్ద ఎల్.పి.నెం. 8/2016/గుంటూరు, డి.నెంబర్లు : 5-సిఐడి1, 5-సిఐడి2ఏ, 5-సిఐడి2బి1, ప్లాట్ నెంబర్లు : 58, 77, 78, 85 & 86 నందు 1186.53 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి ఆస్తి.
ఐటమ్ నెం. 1 : ప్లాట్ నెం. 58 కి చెందిన 163.65 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 28.11 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 59 - 50 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 57 - 30 అ॥, **ఉత్తరం :** ఇతరులకి చెందిన భూమి - 50 అ॥.
ఐటమ్ నెం. 2 : ప్లాట్ నెం. 77 కి చెందిన 238.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 86 - 33 అ॥ **దక్షిణం :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 65.0 అ॥, **పడమర :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 33.0 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 78 - 65.0 అ॥
ఐటమ్ నెం. 3 : ప్లాట్ నెం. 78 కి చెందిన 238.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 85 - 33 అ॥ **దక్షిణం :** ప్లాట్ నెం. 77 - 65.0 అ॥, **పడమర :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 33.0 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 79 - 65.0 అ॥
ఐటమ్ నెం. 4 : ప్లాట్ నెం. 85 కి చెందిన 282.87 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 33.5 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 86 - 74.0 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 78 - 33.0 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 84 - 79.04 అ॥
ఐటమ్ నెం. 5 : ప్లాట్ నెం. 86 కి చెందిన 263.35 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 33.05 అ॥, **దక్షిణం :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 68.09 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 77 - 33.0 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 85 - 74.0 అ॥

రిజర్వు ధర : రూ. 21,36,000/-	ధరావత్తు : రూ. 2,13,600/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

3) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : శ్రీ మోటూరి అనీల్ కుమార్, తండ్రి : మోటూరి సత్యనారాయణ, 54-14/5-1, ప్లాట్ నెం. 9, రోడ్డు నెం. 11/ఏ, భారతినగర్, విజయవాడ - 520008. **శ్రీ మోటూరి రవి కుమార్,** తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 54-14/5-1, ప్లాట్ నెం. 9, రోడ్డు నెం. 11/ఏ, భారతినగర్, విజయవాడ- 520008.
బకాయి మొత్తం : ది. 31-12-2022 నాటికి రూ. 14,30,970.13/- (అక్షరాలా పద్నాలుగు లక్షల ముప్పై వేల తొమ్మిది వందల డెబ్బై రూపాయల పదమూడు పైసలు మాత్రమే) ది. 01-04-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 331/2017 తేది : 02-02-2017, శ్రీ మోటూరి అనీల్ కుమార్, తండ్రి : సత్యనారాయణ గారి పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, కోసూరు సబ్ రిజిస్ట్రార్, అచ్చంపేట మండలం, చిగురుపాడు గ్రామం, డి.నెం. 5-సి1డి2ఏ, 5-సి1డిబి1, ఎల్.పి. నెం. 8/2016/గుంటూరు, ప్లాట్ నెంబర్లు : 13, 29, 30, 32, 33 & 38 వద్ద మొత్తం 1183.54 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : 1వ ఐటమ్ :** ప్లాట్ నెం. 13కి చెందిన ఆస్తి 183.33 చ॥గ॥ హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 16 ఆస్తి, దక్షిణం : ప్లాట్ నెం. 12 ఆస్తి, పడమర : 40 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం. 14 ఆస్తి.
2వ ఐటమ్ : ప్లాట్ నెం. 29కి చెందిన ఆస్తి 222.22 చ॥గ॥ హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 638 - 40 అ॥, దక్షిణం : 40 అ॥ వెడల్పు రోడ్డు - 50 అ॥, పడమర : 40 అ॥ వెడల్పు రోడ్డు - 40 అ॥, ఉత్తరం : ప్లాట్ నెం. 30 - 50 అ॥,
3వ ఐటమ్ : ప్లాట్ నెం. 30కి చెందిన ఆస్తి 183.33 చ॥గ॥ హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 37 - 33 అ॥, దక్షిణం : ప్లాట్ నెం. 29 - 50 అ॥, పడమర : 40 అ॥ వెడల్పు రోడ్డు - 33 అ॥, ఉత్తరం : ప్లాట్ నెం. 31 - 50 అ॥,
4వ ఐటమ్ : ప్లాట్ నెం. 32కి చెందిన ఆస్తి 183.33 చ॥గ॥ హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 35 - 33 అ॥, దక్షిణం : ప్లాట్ నెం. 31 - 50 అ॥, పడమర : 40 అ॥ వెడల్పు రోడ్డు - 33 అ॥, ఉత్తరం : ప్లాట్ నెం. 33 - 50 అ॥,
5వ ఐటమ్ : ప్లాట్ నెం. 33కి చెందిన ఆస్తి 189.11 చ॥గ॥ హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 34 - 33.04 అ॥, దక్షిణం : ప్లాట్ నెం. 32 - 50 అ॥, పడమర : 40 అ॥ వెడల్పు రోడ్డు - 34.09 అ॥, ఉత్తరం : ఇతరుల భూమి - 50 అ॥,
6వ ఐటమ్ : ప్లాట్ నెం. 38కి చెందిన ఆస్తి 222.22 చ॥గ॥ హద్దులు : తూర్పు : 40 అ॥ వెడల్పు రోడ్డు - 40 అ॥దక్షిణం : 40 అ॥ వెడల్పు రోడ్డు - 50 అ॥, పడమర : ప్లాట్ నెం. 29 - 40 అ॥, ఉత్తరం : ప్లాట్ నెం. 37 - 50 అ॥

రిజర్వు ధర : రూ. 21,30,000/-	ధరావత్తు : రూ. 2,13,000/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఋణ ఖాతాలు లేదు, ఆసక్తిగల బిడ్డర్లు **అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్ శ్రీ ఒ. శివ నారాయణ గారు** లేదా బ్రాంచి మేనేజర్ **శ్రీమతి షబ్రీన్ సుల్తానా** గారిని వేలం యొక్క వివరాలకు మరియు ఆస్తియొక్క తనిఖీ తెలిపిన తేదీన సంప్రదించగలరు. నెం. **8885644617 (M)**, బ్రాంచి **Mail ID:ubin0564061@unionbankofindia.bank** వద్ద సంప్రదించవచ్చు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 23-01-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధరైజ్డ్ ఆఫీసర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



కర్పూరీ ఠాగూర్ చిత్రపటాలతో ప్రదర్శన నిర్వహిస్తున్న బీసీ సంఘాల నాయకులు

జననేత కర్పూరీ ఠాగూర్ ఆదర్శప్రాయులు

- ● భారతరత్న ప్రకటన దేశం గర్వించదగ్గ విషయం
- ● శతజయంతి కార్యక్రమంలో బీసీ నాయకుల ఉద్ఘాటన

గుంటూరు(విద్య),జనవరి 24: ప్రజాసంక్షేమం కోసం కృషిచేసిన జన నాయక్ కర్పూరీ ఠాగూర్ లాంటి నాయకులు,సామాజిక యోధుల అవసరం ఎంతో ఉందని బీసీ సంఘాల నేతలు ఉద్ఘాటించారు. బుధవారం గోరంట్లలోని బీపీ మండల్ విగ్రహం వద్ద బీహార్ మాజీ ముఖ్యమంత్రి జననాయక్ కర్పూరీ ఠాగూర్ శత జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి బీసీ నేతలు ఘన నివాళులర్పించారు. మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ కర్పూరీఠాగూర్‌కు భారతరత్న పురస్కా రాన్ని అందించాలని నిర్ణయించడం దేశం గర్వించదగ్గ విషయమన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అవకాశాలు లభించే సమా జాన్ని అభివృద్ధి చేయాలన్న ఠాగూర్ సంకల్పం ఎంతో ఉన్నతమైంద న్నారు. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి కృషిచేసిన కర్పూరీ ఠాగూర్ ఆదర్శప్రాయుడని కీర్తించారు. టీడీపీ బీసీనేత డాక్టర్ ఎన్.శేషయ్య మాట్లాడుతూ ఠాగూర్ వంటి నేతలు ప్రేరేపిం చిన సామాజిక న్యాయం రాజకీయ నినాదంగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వైకే, బీసీ సంఘం నేతలు పీవీ. రమణయ్య, సీహెచ్.వాసు, ఎస్.సాంబశివరావు, నరసింహారావు, శివ కుమార్, రాంబాబు, డాక్టర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





నగరంలో నిర్వహించిన ర్యాలీలో అగ్రభాగాన నసీర్, రవీంద్రలు

పశ్చిమ, తూర్పు ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

గుంటూరు, జనవరి 24(ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ పుట్టినరోజు సందర్భంగా టీడీపీ గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జులు మొహమ్మద్‌నసీర్, కోవెలమూడి రవీంద్రల నేతృ త్వంలో 2000 బైక్‌లతో నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వారివారి నియోజకవర్గాల పరిధిలో నిర్వహించిన ఈ ర్యాలీలో నిమ్మల శేషయ్య, కసుకుర్తి హనుమంతరావు, మన్నవ వంశీకృష్ణ, చిట్టిబాబు, జాగర్లమూడి శ్రీనివాస్, కార్పొరేటర్లు సమత, భారతి, దయారత్నం, వేములకొండ శ్రీనివాస్, జబీఖాన్, వేలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

కులగణన సర్వేకి

ఏఎన్‌ఎంలు వద్దు

- ● కలెక్టర్లకు ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలు

గుంటూరుసిటీ, జనవరి24: ప్రస్తుతం జరుగుతున్న కుల గణన సర్వే నుంచి ఏఎన్‌ఎంలను వెంటనే మినహాయించాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. గ్రామసచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్‌ఎం లను కేవలం ఆరోగ్య సంబంధిత పనులకే మాత్రం వినియోగించాలని సూచించారు. ఇదే అంశంపై 'ఆంధ్రజ్యోతి'లో 'ఏఎన్‌ఎంలపై సర్వేల భారం' అనే శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితం కాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఈ విషయాన్ని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లింది. వారి విజ్ఞప్తికి స్పందించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఇతర సర్వేలను ఏఎన్‌ఎంలకు అంటగట్ట వద్దంటూ ఆదేశాలు జారీచేశారు.

కమిషనర్ ఆదేశాలు బేఖాతార్

ఏఎన్‌ఎంలను కులగణన సర్వేలో వద్దంటూ వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్ సోమవారమే ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లావైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సర్క్యులర్ పంపారు. మండల అభివృద్ధి అధికారులు కమిషనర్ ఆదేశాలను బేఖాతార్‌చేస్తూ ఏఎన్‌ఎంలతో కుల గణన సర్వే చేయించారు. సర్వేలో పాల్గొనకపోతే ఈనెల జీతాలు ఆపేస్తామని హెచ్చరిస్తున్నారు.

డ్వాక్రా వ్యవస్థను నాశనం చేసిన జగన్‌రెడ్డి

- ● టీడీపీ గుంటూరు పశ్చిమ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర
- ● వీరయ్య చౌదరి, పరిటాల రవిలకు ఘన నివాళి



వీరయ్య చౌదరి, పరిటాల రవి చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న రవీంద్ర

గుంటూరు, జనవరి 24(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన డ్వాక్రా వ్యవస్థను సీఎం జగన్ రెడ్డి కూకటి వేళ్ళతో సహా పెకిలించి నాశనంచేశాడని టీడీపీ గుంటూరు పశ్చిమ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నోరు తెరిస్తే అక్కచెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్ రెడ్డి ఆచరణలో మహిళలను మోసం చేస్తున్నాడన్నారు. రాష్ట్రంలో కోటి 14లక్షల మంది డ్వాక్రా మహిళలుంటే 79 లక్షల మందికి ఆసరా అంటూ జగన్‌రెడ్డి టోకరా వేశాడని మండిపడ్డారు. తాను అధికారంలోకి వస్తే పొదుపు మహిళలకు సున్నా వడ్డీ కింద రుణాలను రూ.10 లక్షలు పైగా పెంచుతానని నమ్మించి మోసం చేశాడని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి, సీఎం జగన్‌రెడ్డికి డ్వాక్రా మహిళలు ఖచ్చితంగా తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

వీరయ్య చౌదరి, పరిటాల పోరాటం అనితర సాధ్యం

సంగం డెయిరీ వ్యవస్థాపకుడు, మాజీమంత్రి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి, మాజీ మంత్రి పరిటాల రవీంద్రలలు ప్రజల కోసం సాగించిన పోరాటం అనితర సాధ్యమని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర అన్నారు. టీడీపీ పశ్చిమ కార్యాలయాల్లో కోవెలమూడి ఆధ్వర్యంలో వీరయ్యచౌదరి, పరిటాల రవి వర్ధంతి కార్య క్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా పేదల కోసం పోరాడిన యోధుడు ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి అని అన్నారు. రైతు పక్షపాతిగా పాడిగేదెల ద్వారా కుటుంబాలను పోషించుకోవచ్చని నిరూపించి, సంగం డెయిరీని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. చరిత్రమరువని మహనీయుడు పరిటాల రవీంద్ర అని, బడుగు బలహీనవర్గాల ఆశయసాధన కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా నిలబడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. జగన్ రెడ్డి అరాచక పాలనకు అంతం పలకటమే ధూళిపాళ్ళ వీరయ్య, పరిటాల రవి గార్లకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. బ్రాడీపేట షిరిడీసాయి దీనజనసేవా అంధుల పాఠశాలలో వీరయ్యచౌదరి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో దాసరి రాజా మాష్టారు, మానుకొండ శివప్రసాద్, చిట్టాబత్తిన చిట్టిబాబు, సుఖవాసి శ్రీనివాసరావు, అడక శ్రీనివాసరావు, మానం శ్రీనివాస్, దామచర్ల శ్రీనివాసరావు, ముత్తినేని రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సైకో సీఎంని తరిమి కొడతాం

- ● టీడీపీ తూర్పు ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్

గుంటూరు, జనవరి 24(ఆంధ్రజ్యోతి): అవినీతి అరాచకాలతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన సైకో సీఎం జగన్‌రెడ్డిని తరిమి కొడతా మని టీడీపీ తూర్పు ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ అన్నారు. 'భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో భాగంగా పాత గుంటూరు బాలాజీ నగర్, లక్ష్మి నగర్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌రెడ్డి చేసిన అరాచక పాలనని అంతమొందించాలంటే రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ టీడీపీ, జనసేన పార్టీలను రాబోయే ఎన్నికలలో బలపరచాల న్నారు. ప్రజలు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకొని బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాలని, అప్పుడే మళ్ళీ రాష్ట్ర అభివృద్ధి గాడిలో పడుతుందన్నారు. అవినీతి, దోపిడీ లక్ష్యంగా పెట్టుకొని అరాచకం సృష్టిస్తున్న జగన్మోహన్ రెడ్డిని



భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో నసీర్

కలిసికట్టుగా అందరూ ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో టీడీపీ నేతలు బట్టా రాజా, కొలగాని సుబ్బారావు, తిరుమల రాజు, అల్లం బాజీ, యల్లవుల వీర్రాజు, పవన్, శ్రీను నాయక్,జెస్వంత్, రియాజ్, జమీర్, రహమామునిస, జనసేన నేతలు మాదాసు శేఖర్, యడ్ల తిరుపతమ్మ, జడ సురేష్, శ్రీకాంత్, ఫణిశర్మ పాల్గొన్నారు.

రేంజ్ పరిధిలో ముగ్గురు సీఐల బదిలీ

- ● నగరంపాలెం సీఐగా నరేష్

గుంటూరు, జనవరి 24: గుంటూరు రేంజ్‌పరిధిలో మరో ముగ్గురు సీఐలను బదిలీ చేస్తూ బుధవారం రేంజ్ ఐజి పాలరాజు ఉత్తర్వులు జారీచేశారు. బదిలీ అయిన సీఐల వివరాలు.. గుంటూరు దిశ పోలీస్ స్టేషన్ సీఐ ఈ.నరేష్‌కుమార్‌ను నగరంపాలెం సీఐగా నియమించారు. రేంజ్ వీఆర్‌లోని బీ.నాగభూషణమును కావలిసర్కిల్‌కు బదిలీ చేశారు. కావలిసర్కిల్ సీఐ కే.శ్రీనివాసరావును కావలి స్టేషన్‌కు ఎస్‌హెచ్‌వోగా నియమించారు.

రేంజిలో 67 మంది ఎస్ఐల బదిలీ .. గుంటూరు రేంజ్ పరిధిలోని గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల పరిధిలో భారీగా ఎస్ఐలను బదిలీ చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సొంత జిల్లాకు చెందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేస్తూ బుధవారం రేంజ్ ఐజి పాలరాజు ఉత్తర్వులు జారీ చేశారు .రేంజ్ పరిధిలో సుమారు 67 మంది ఎస్ఐలను వివిధ జిల్లాలకు మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆయా జిల్లాల ఎస్పీల వద్ద రిపోర్టు చేయాలని ఆదేశించారు.

ఐటీఏ నూతన పాలకవర్గం ఎన్నిక

గుంటూరు, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ది ఇండియన్ టుబాకో అసోసియేషన్ నూతన పాలకవర్గ ఎన్నికను బుధవారం జీఎస్‌టీ రోడ్డులోని అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. కమిటీకి అధ్యక్షుడిగా పీ శ్యాంసుందర్, ఉపాధ్యక్షులుగా ఎండీ ముస్తఫా, కేబీఎంఎం కృష్ణ, ఎం రమేష్‌బాబు, ఆర్.జీవన్, ఆర్‌వీ.ప్రవీణ్‌కుమార్, గౌరవ కార్యదర్శిగా వైఏ చౌదరి, సంయుక్త కార్యదర్శులుగా షేక్ మొహమ్మద్ ఎం.సుభాని, షేక్ అబ్దుల్ కర్నుమా, ఎం వెంకటసాయినాథ్, కే రామకృష్ణమూర్తి, పీ జయకుమార్, కోశాధికారిగా జీ.వాసుబాబు ఎన్నికయ్యారు. ఈకమిటీ రెండేళ్ల పాటు కొనసాగుతుందని గౌరవకార్యదర్శి వైఏచౌదరి తెలిపారు.

వాహనాలపై ప్రత్యేక తనిఖీలు

గుంటూరు(తూర్పు), జనవరి24: జాతీయ రహదారి భద్రత మాసో త్సవాల్లో భాగంగా బుధవారం కాజా టోల్ ప్లాజా వద్ద రవాణ శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. తనిఖీలలో భాగంగా హెల్మెట్ ధరించని వారిపై 110, రిఫ్లెక్టర్ టైప్స్ లేని వాహనాలపై 15 మొత్తం 135 కేసులు నమోదు చేశారు.



యాత్రలో పాల్గొన్న వల్లూరు జయప్రకాష్, శనక్కాయల అరుణ, యామినిశర్మ

కేంద్ర నిధులను దారి మళ్లిస్తున్నారు

- ● బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ

గుంటూరు(తూర్పు),జనవరి24: రాష్ట్రాభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేర్లతో దారి మళ్ళిస్తుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, గుంటూ రు పశ్చిమ కన్వీనర్ వల్లూరు జయప్రకాష్ నారాయణ మండిపడ్డారు. బుధవారం రెండవరోజు విజయ సంకల్పయాత్ర స్థానిక గుజ్జనగుండ్ల ఆంజనేయస్వామి దేవస్థానం నుంచి ప్రారంభమై స్తంభాలగరువు రామాలయం వరకు సాగింది. యాత్రకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, సీనియర్ నాయకులు శనక్కాయాల అరుణ, రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామినిశర్మలు సంఘీభావం తెలిపారు. యాత్రలో బీజేపీ నేతలు మాగంటి సుధాకర్‌యాదవ్, పీ.రవి కుమార్, తులసి యోగేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు

ఆర్వీఆర్‌జేసీలో జాతీయ బాలిక దినోత్సవం

గుంటూరు(విద్య),జనవరి 24: స్థానిక చౌడవరంలో ఆర్వీఆర్‌జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఐఐసీసెల్, ఉమెన్ వెల్ఫేర్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, గోపాలకృష్ణలు మాట్లాడుతూ విద్యార్థినుల్లో ఆత్మస్థయిర్యం పెంపొందించి సమాజంలో వారి హక్కుల సాధనకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం అంటే ప్రాణ దానమే !

- ● జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్
- ● విజ్ఞాన్ యూనివర్సిటీలో రక్తదాన శిబిరం

గుంటూరు(విద్య),జనవరి24: రక్తదానం ప్రాణదానంతో సమాన మని గుంటూరుజీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వైకిరణ్ కుమార్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, జీజీహెచ్ గుంటూరు, నీడ్స్ బ్లడ్ బ్యాంక్‌ల సంయుక్త ఆధ్వర్యంలో చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వై.కిరణ్‌కుమార్ మాట్లా డుతూ విద్యార్థులు తాము రక్తదానం చేయడంతోపాటు వారి మిత్రుల ను ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్



రక్తదానాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ లావు రత్తయ్య

డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ రక్తదానం చేశాక శరీరం తాను కోల్పోయిన రక్తాన్ని 48 గంటల్లోగా తిరిగి భర్తీ చేసుకుంటుందని, రక్తదానంపై అపోహలను వీడాలని సూచించారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు పాల్గొన్నారు

బాలికలు శక్తివంతంగా తయారవ్వాలి

- ● జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టీ.లీలావతి

గుంటూరు సిటీ, జనవరి 24 : ఈ సంవత్సరం జాతీయ బాలికా దినోత్సవాన్ని ఆడపిల్లలకు సాధికారత కల్పించడం ,సమాజంలో వారిని శక్తివంతం చేయడం అనే నినాదంతో ముందుకు తీసుకెళ్తున్నారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టీ.లీలావతి తెలిపారు. జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో న్యాయవిజ్ఞానసదస్సు నిర్వహించారు. ఈ సమావే శంలో లీలావతి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బేటీ బచావో, బేటీ పడావో పథకం ప్రారంభ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను,అసమానతల గురించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పానెల్ అడ్వ కేట్ కట్టా కాళిదాస్, తదితరులు పాల్గొన్నారు.

కరువు భత్యం పెరుగుదల విధి విధానాలు..

గుంటూరు, జనవరి 24: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటే పెన్షనర్లకు కరువుభత్యం (డీఏ) పెరుగుదల విధి విధానాలపై రాష్ట్ర పెన్షన్‌దారుల చర్చావేదిక అధ్యక్షుడు ఈదర వీరయ్య వివరించారు. నెలవారీ వేతనాలపై ఆధారపడే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల కొనుగోలుశక్తి ధరల పెరుగుదల కారణంగా నానాటికీ క్షీణిస్తుందన్నారు. రూపాయి విలువ దిగజారుతున్న నేపథ్యంలో నిజవేతనాలు తగ్గు తున్నాయన్నారు. దీంతో వేతనజీవుల, పెన్షనర్ల ఆర్థిక పరిస్థితి క్రమంగా దిగజారుతుందన్నారు. ఇలాంటి పరిస్థితులనుంచి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను ఆదుకోవటానికి కేంద్ర ప్రభుత్వం ఆరు నెలలకొకసారి కరువు భత్యం ప్రకటిస్తుందన్నారు. కేంద్రం ప్రకటించిన డీఏ శాతాన్ని పరిగణలోనికి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు డీఏ మంజూరు చేస్తుందన్నారు. ఎంత శాతం డీఏ ఇవ్వాలనే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాతిపదికన నిర్ధారిస్తుందన్నారు. అనే విషయం తెలుసుకోవాలని పెన్షనర్లకు ఉంటుందన్నారు. మూడు రకాల ధరల సూచికలు అఖిల భారత కంజూమర్స్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా వినియోగదారుల ధరలసూచికలు మూడు రకాలుగా ఉంటాయన్నారు. మొదటిది పారిశ్రామిక వర్కర్ల వినియోగదారుల ధరల సూచిక కాగా, రెండోది వ్యవసాయ రంగం కూలీల ధరల సూచిక, మూడోది గ్రామీణ కూలీల ధరలసూచిక, అఖిలభారత పారిశ్రామికవర్కర్ల వినియోగ దారుల ధరల సూచిక ప్రాతిపదికగా మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఆరు నెలలకొకసారి డీఏశాతాన్ని నిర్ధారించి ప్రకటిస్తుందన్నారు. దేశవ్యాప్తం గా 78మహానగరాల నుంచి వినియోగదారులు 24 రకాల వస్తువులను చెల్లించే ధరలను సేకరిస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే 1 శాతం డీఏకు రాష్ట్ర ప్రభుత్వం 0.856 శాతం డీఏ చెల్లిస్తుందన్నారు. డీఏ మంజూరులో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కోసారి జాప్యం చేస్తుందన్నారు. కేంద్రం తరహాలో ప్రతి మార్చి, సెప్టెంబరు నెలలో డీఏ వాయిదాలు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయాన్ని సత్వరమే ప్రకటించాలని వీరయ్య కోరారు.



పరిటాల రవి చిత్రపటం వద్ద నివాళులు తెలుపుతున్న శేషయ్య, కార్పొరేటర్లు

ప్రతి కార్యకర్త ఒక సైనికుడు కావాలి

- ● టీడీపీ పశ్చిమ నియోజకవర్గ నేత డాక్టర్ నిమ్మల శేషయ్య

గుంటూరు, జనవరి 24(ఆంధ్రజ్యోతి): జగన్‌పై జరుగుతున్న సమరంలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడు కావాలని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ నేత డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 46వ డివిజన్ కార్పొరేటర్ వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్ కార్యాలయంలో బుధవారం జరిగిన పరిటాల రవి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేలు రవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిమ్మల మాట్లాడుతూ నియంత జగన్‌ను ఓడించి, తరమడమే అందరి లక్ష్యం కావాలన్నారు. ముందున్నది ఎంతకైనా తెగించే ప్రమాదకరమైన ప్రత్యర్ధని, అతణ్ణి ఎదుర్కొనేందుకు ఆనాటి పరిటాల రవిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.జగన్ వైఫల్యాల్ని, నిర్వాకాలను ఎండగడుతునే టీడీపీ - జనసేన కూటమిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పట్టుదలగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నూకవరపు బాలాజీ, కొమ్మినేని కోటేశ్వరరావు, తేళ్లా రంగారావు, కనపర్తి శ్రీనివాసరావు, లంకా ఉదయ్, పాల్గొన్నారు.

ఆర్ అగ్రహారం కోనేరులో మృతదేహం లభ్యం

గుంటూరు, జనవరి 24: స్థానిక లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆర్ అగ్రహారం కోనేరులో సంపత్ నగర్ మెయిన్ రోడ్డుకు చెందిన గోనం వెంకట శివరామకృష్ణ (36) మృతదేహం లభ్యమైంది. ఈ నెల 18న ఇంటి నుంచి బయటకు వెళ్లిన బుధవారం కోనేరులో మృతదేహంగా లభ్యమయ్యాడు. రెండు రోజుల క్రితం శివరామకృష్ణ నీటిలో పడి ఉంటాడని భావిస్తున్నారు. భార్య వదిలి వెళ్ళడం, అనారోగ్యానికి గురవడం వంటి కారణాలతో శివరామ కృష్ణ ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి తండ్రి కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు లాలాపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

థగ్‌లైఫ్ షూటింగ్ మొదలైంది..



కమల్‌హాసన్ ఎంత గొప్ప నటుడో అంత స్టార్ కూడా. స్టార్‌గా ఆయన స్టామినాకు 'విక్రమ్' విజయమే నిదర్శనం. 120 కోట్ల నిర్మాణ వ్యయంతో రూపొందిన 'విక్రమ్' దాదాపు 500కోట్ల వసూళ్లను రాబట్టింది. త్వరలో 'భారతీయుడు2'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు కమల్. ఇక ఆయన రీసెంట్‌గా ఓకే చేసిన క్రేజీ ప్రాజెక్ట్ 'థగ్‌లైఫ్'. మణిరత్నం ఈ సినిమాకు దర్శకుడు. 36ఏళ్ల క్రితం కమల్, మణిరత్నం కలయికలో వచ్చిన 'నాయకుడు' ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. సదరన్ టాప్ 10 కల్ట్‌మూవీస్‌లో అగ్రస్థానంలో 'నాయకుడు' ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత కమల్, మణిరత్నం చేతులు కలిపారు. అనౌన్స్‌మెంట్‌తోనే దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్ట్ చర్చనీయాంశమైంది. ఇదిలావుంటే.. బుధవారం ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ ఓ వీడియోను విడుదల చేశారు. దుల్కర్‌సల్మాన్, జయంరవి, గౌతం కార్తీక్, జోజు జార్జ్, త్రిష, ఐశ్వర్యలక్ష్మి ఇందులో ప్రధాన పాత్రలు పోషించనున్నట్టు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అంచనాలున్న ఈ చిత్రాన్ని మణిరత్నం, ఆర్.మహేంద్రన్, శివ అనంత్‌తో కలిసి కమల్‌హాసన్ నిర్మిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ సమర్పకుడు. ఈ చిత్రానికి సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, కెమెరా: రవి కె.చంద్రన్.



ఎన్‌డీఎఫ్‌కు రామ్ విరాళం

దేశభక్తి కథాంశంతో రూపొందిన 'రామ్' (ర్యాపిడ్ యాక్షన్ మిషన్) చిత్రం ఈ నెల 26న విడుదల కానుంది. మిహిరామ్ వైనతేయ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. సూర్య అయ్యలసోమయాజుల హీరోగా, ధన్య బాలకృష్ణ హీరోయిన్‌గా నటించారు. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన నిర్మాత వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ 'మంచి కంటెంట్‌తో వస్తున్న సినిమా ఇది. నేను కొంత రషెస్ చూశా. ఎన్నో ఇబ్బందులు పడి చిత్రాన్ని తీశారు. కంటెంట్ బాగుంటే చిన్న సినిమాలు కూడా పెద్ద విజయాలు సాధిస్తున్నాయి. అలాగే ఈ సినిమా కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ 'దేశభక్తిని చాటి చెప్పే ఈ సినిమా ఈ నెల 26న విడుదలవుతోంది' అన్నారు. 'బోర్డర్‌లో ఉన్న సైనికుల గురించే కాకుండా టెర్రరిస్టుల నుంచి మనల్ని కాపాడే అన్‌సంగ్ హీరోల గురించి కూడా ఈ సినిమాలో చూపించాం. మాకు థియేటర్లు దొరకడం కష్టంగా ఉంది. అయినా మా పంపిణీదారుడు గణేశ్ మంచి థియేటర్ల కోసం ప్రయత్నిస్తున్నారు' అన్నారు దర్శకుడు మిహిరామ్. ఈ సినిమాకు తెగే ప్రతి టికెట్‌లో ఐదు రూపాయలను నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు ఇస్తామని నిర్మాత దీపికాంజలి చెప్పారు.



నా కెరీర్‌లో ఇది చాలా స్పెషల్ మూవీ

సుహాస్

సుహాస్ హీరోగా రూపొందిన 'అంబాజీపేట మ్యారేజి బ్యాండ్' చిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది. దుష్యంత్ కటికినేని దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని నిర్మించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'కొన్ని రియలిస్టిక్ ఇన్సిడెంట్స్ ఆధారంగా ఈ సినిమాను రూపొందించాం. లవ్‌స్టోరీతో పాటు ఇంటెన్స్ డ్రామా ఉంటుంది. ఊరిలో జరిగే కథ కనుక కులాల ప్రస్థావన ఉంటుంది. అయితే ఎవరినీ కించేపరిచే అంశాలు ఇందులో ఉండవు. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు' అన్నారు. 'నేను నిర్మాతగా మీ ముందు నిలబడడానికి అల్లు అరవింద్, బన్నీ వాస్‌గార్లు కారణం. ఈ చిత్రకథ వినగానే బన్నీ వాసుగారు చాలా ఎగ్జైట్ అయ్యారు. సుహాస్ కూడా చాలా ఇన్వాల్వ్ అయ్యాడు. ఈ సినిమా కోసం రెండు సార్లు గుండు చేయించుకున్నాడు. హీరోయిన్ శివానీ, శరణ్య ప్రదీప్ తదితరులు అద్భుతంగా నటించారు. మా ఛాయాగ్రాహకుడు వాజిద్ అమలాపురం ప్రాంతాన్ని అద్భుతంగా తెరకు ఎక్కించారు. సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర మంచి ట్యూన్స్ ఇచ్చారు. హిట్ అవుతుందనే నమ్మకం ఉంది' అన్నారు నిర్మాత ధీరజ్. చివరిగా హీరో సుహాస్ మాట్లాడుతూ 'నిన్ననే నాకు బాబు పుట్టాడు. ఆ హ్యాపీలో ఉన్నా. అలాగే ఈ సినిమా రిలీజ్ కోసం ఎదురు చూస్తున్నా. నా కెరీర్‌లో ఇది చాలా స్పెషల్ మూవీ. సినిమా చూస్తున్నప్పుడు మీ జీవితంలో జరిగిన సందర్భాలను గుర్తు చేసుకుంటారు' అన్నారు.

జాలీ రైడ్‌కు వెళ్లిన అనుభూతి కలుగుతుంది

శివ కార్తికేయన్



శివ కార్తికేయన్, రకుల్ ప్రీత్‌సింగ్ జంటగా రూపొందిన 'అయలాన్' చిత్రం ఈ నెల 12న సంక్రాంతి సందర్భంగా తమిళనాడులో విడుదలై విజయం సాధించింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 26న గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ద్వారా మహేశ్వర్ రెడ్డి విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలుగు మీడియాతో బుధవారం కార్తికేయన్ ముచ్చటించారు

- దర్శకుడు రవికుమార్ విజన్ 'అయలాన్'. సినిమాలో 4500 వి.ఎఫ్.ఎక్స్ షాట్స్ ఉన్నాయి. పరిమిత నిర్మాణ వ్యయంతో సినిమా తీయగలిగితే మరింత పెద్ద కలలు కనవచ్చు.. అనిపించింది. అందుకే ఎక్కువ రోజులు పట్టినా ఈ సినిమానే చేయాలని నిర్ణయించుకున్నా.
- యూనివర్సల్ కాన్సెప్ట్ ఉన్న చిత్రమిది. హ్యూమన్, ఏలియన్ మధ్య ఇంటరాక్షన్ అన్ని ప్రాంతాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుంది. ఇది సినిమాలా ఉండదు. థీమ్ పార్క్‌లోకి వెళ్లి జాలీ రైడ్ చేసిన అనుభూతి కలిగిస్తుంది. మా సినిమా తమిళనాడులో భారీ విజయం సాధించింది. తెలుగులో కూడా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది.
- రూ. 200, 300 కోట్ల బడ్జెట్ ఉంటే తప్ప ఇటువంటి సినిమా చేయలేమని చెబుతారు. అయితే సరైన టీమ్, ప్లానింగ్ ఉంటే తక్కువ బడ్జెట్‌లో కూడా తీయవచ్చు. ఇది హిట్ అయితే ఎక్కువ బడ్జెట్ ఇవ్వడానికి నిర్మాతలు ముందుకు వస్తారు. అయలాన్‌లో 90 శాతం గ్రాఫిక్స్ ఉన్నాయి. 70 శాతం సినిమాలో ఏలియన్ ఉంది.
- ఈ సినిమాకు సీక్వెల్ ఐడియా ఉంది. ఏలియన్‌ను క్రియేట్ చేయడానికి చాలా రిసెర్చ్ చేశాం. ఎక్కువ టైమ్ స్పెండ్ చేశాం. సీక్వెల్‌ను ఇంతకంటే బిగ్గర్ స్కేల్‌లో చేస్తాం.
- రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వంలో కమల్‌హాసన్ సార్‌తో కలిసి నటిస్తున్నాను. 'ఎస్‌కే21' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రం 80 శాతం పూర్తయింది. ఇందులో నేను, సాయిపల్లవి కలసి నటిస్తున్నాం. వేసవిలో విడుదల కావచ్చు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/ZiFDQIr లో చదవండి.

దిక్సూచి DIKSUCHI

అడ్వెంచరస్ కెరీర్ ఫోరెన్సిక్ సైన్స్

సోనీ టెలివిజన్‌లో కొన్నేళ్లుగా అలరిస్తున్న దారావాహిక సీఐడీ. అందులో తప్పనిసరిగా ల్యాబ్ టెస్ట్ ఉంటుంది. వాస్తవానికి ఒక ఎపిసోడ్‌కు అవసరమైన క్లూ అక్కడే లభ్యమయ్యేది. నేరగాళ్లను పట్టుకోవడం ఒక ఎత్తు అయితే, దాన్ని సశాస్త్రీయంగా నిరూపించడంలో ప్రధాన పాత్ర వహించేది ల్యాబ్. నేరస్థలం వద్ద సేకరించిన వస్తువులను శాస్త్రీయంగా పరిశీలించడం, నిజాన్ని రాబట్టేందుకు అవసరమైన సాక్ష్యాన్ని ధ్రువీకరించడం అన్నవి రెండూ అక్కడ జరుగుతాయి. వస్తువుల సేకరణ నుంచి శాస్త్రీయంగా నేర ధ్రువీకరణ వరకు జరిగే వ్యవహారం అంతటినీ ఒక మాటలో చెప్పాలంటే ఫోరెన్సిక్ సైన్స్ అనవచ్చు.

➡ 'ఫోరమ్' అనేది లాటిన్ పదం. పది మంది ఒక చేట చేరి, చర్చించి ఒక నిర్ధారణ లేదా నిర్ణయానికి రావడంగా ఈ పదానికి అర్థం చెప్పుకోవచ్చు. దానికి శాస్త్రీయతను జోడించినప్పుడు అది ఫోరెన్సిక్ సైన్స్ అవుతుంది. లీగల్, సివిల్, క్రిమినల్, నియంత్రణ, చట్టబద్ధతకు సంబంధించిన విషయాలను నిర్ధారించేందుకు రెండు రకాల సాక్ష్యాలు ఉపకరిస్తాయి. అందులో మొదటిది వ్యక్తులు చెప్పేవి. చిన్న పిల్లలు అబద్ధం చెప్పరన్న నమ్మకంతో వారి సాక్ష్యానికి విలువ ఇస్తున్నారు. మహిళలు, వృద్ధుల చెప్పేదానికి ఒక మేర విలువ ఉంది. అయితే, ప్రలోభాలకు గురై మాటకు కట్టుబడకపోవడం, కోర్టుకు వచ్చేటప్పటికి వాంగ్మూలాన్ని మార్చేయడం అన్నది ఎప్పటి నుంచో ఈ సమాజంలో ఉంది. ఫలితంగా మానవుల సాక్ష్యం హేతుబద్ధతకు నిలవటం లేదు. రెండోది శాస్త్రం సహకారంతో పక్కాగా సాక్ష్యాన్ని ముందుంచడం. శాస్త్రీయ పరిజ్ఞానం, అవగాహన పెరిగిన దరిమిలా ఏదైనా విషయాన్ని సైంటిఫిక్‌గా రుజువు చేసే అవకాశం కలుగుతోంది. డీఎన్ఏ పరీక్ష, పాలిగ్రాఫ్, వాయిస్(మాట) అలాగే ఇమేజ్(చిత్రం) ఐడెంటిటీ తదితరాలు ఇందులోకి వస్తాయి. భౌతిక సాక్ష్యాలను పరిశీలించి నేర నిర్ధారణ జరుగుతుంది. ఇంటర్నెట్ వినియోగం పెరిగిన నేపథ్యంలో ఆ రకంగానూ నేరాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో నేర నిరూపణకు శాస్త్ర వినియోగం పెరిగింది. సాధ్యమైనంత వరకు శాస్త్రీయంగా నిరూపించడం ద్వారా వివిధ కేసులను సముచితంగా పరిష్కరించే వీలు న్యాయ వ్యవస్థకు లభిస్తోంది.

➡ క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో క్రిటికల్ ఎలిమెంట్ ఫోరెన్సిక్ సైన్స్. ఈ సైంటిస్టులు సాధారణంగా క్రైమ్ సీన్ నుంచి సేకరించిన ఎవిడెన్స్‌ను విశ్లేషిస్తారు. ఇన్వెస్టిగేషన్, తదుపరి ప్రాసిక్యూషన్‌కు అవసరమైన సహకారాన్ని అందిస్తారు. తద్వారా అసలు దోషులను పట్టిస్తారు. అమాయకులను బైటపడేస్తారు. అలా నేర నిర్ధారణలో ఫోరెన్సిక్ సైన్స్ ఈ రోజుల్లో కీలకపాత్ర పోషిస్తోంది.

➡ మెడిసిన్, ఇంజనీరింగ్ కాకుండా మరేదైనా మంచి కోర్సు చేయాలనుకుంటే ఫోరెన్సిక్ సైన్సెస్‌ను ఎంపిక చేసుకోవచ్చు. సాహసాలు చేయాలనుకునే యువత ఎంచుకోదగ్గ కోర్సు. అడుగడుగున థ్రిల్ కలిగిస్తుంది. ఎథికల్ హ్యాకింగ్‌తో మొదలుపెట్టి ఇంటెలిజెన్స్ సర్వీసులు అంటే ఇంటెలిజెన్స్ బ్యూరో, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ, రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, సీఐడీ, సీబీఐ అది కాదంటే ప్రైవేటు డిటెక్టివ్‌గా పనిచేయాలంటే ఫోరెన్సిక్ సైన్స్ చదవడం అభిలషణీయం అవుతుంది. ఇక్కడ పేర్కొన్న వాటిలో కొన్నింటిలో కుదురుకునేందుకు యూపీఎస్సీ ఎగ్జామ్‌ను ఎదుర్కోవాలి. మరికొన్నింటికి వేరే మార్గాలు ఉన్నాయి.



➡ విశ్లేషణ అలాగే క్రైమ్ సంబంధిత డేటాను ఇంటర్‌ప్రెటేట్ చేసేందుకు కెమిస్ట్రీ, బయాలజీ, ఫిజిక్స్ సమాచారాన్ని ఉపయోగించాలి. మొత్తం మీద చట్టాన్ని అమలు చేసే సంస్థలకు ఉపయోగపడేలా ఉండాలి. ముఖ్యంగా ఇందులో నిలదొక్కుకావాలంటే బయాలజీ, కెమిస్ట్రీ, సైకాలజీపై పట్టు ఉండాలి.

కోర్సులు: ఎంబీబీఎస్ తదుపరి ఎండీ ఫోరెన్సిక్ సైన్స్ చేస్తే ఈ రంగంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు. పెద్ద ఆసుపత్రుల్లో జరిగే శవపరీక్షలో పాల్గొనాల్సి ఉంటుంది. తద్వారా నేర నిరూపణకు శాస్త్రీయంగా సమాచారాన్ని ఇవ్వవచ్చు.

➡ ఎక్కువ మంది సులువైన మార్గం అంటే మూడేళ్ల బీఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ చదువుతారు. మరికొందరు ఆపై పీజీ కూడా చేస్తారు. దేశవ్యాప్తంగా పలు సంస్థలు ఈ కోర్సులను అందిస్తున్నాయి. డీఎన్ఏ ప్రొఫైలింగ్, ఫింగర్‌ప్రింట్ విశ్లేషణ, రక్తపు మరకల విశ్లేషణ, సలైవా అండ్ బోన్ అనాలిసిస్‌కు తోడు క్రిమినల్ జస్టిస్‌ను కూడా చదవాల్సి ఉంటుంది. పీజీలో చాలా స్పెషలైజేషన్స్ చేసే వీలు ఉంటుంది. ఫోరెన్సిక్ సైన్సెస్ నుంచి క్రిమినల్ సైన్స్ వరకు స్పెషలైజేషన్స్ చేసే వీలు ఉంటుంది. బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీతో ఇంటర్ ఉత్తీర్ణులు ఈ కోర్సులు చేయవచ్చు.

➡ లీగల్ వ్యవహారాలపై ఆసక్తి ఉన్న వ్యక్తులు పీజీ డిప్లొమా ఇన్ సైబర్‌లా, ఎల్ఎల్ఎం ఇన్ క్రిమినల్ లా అండ్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ చదవాలి. నేషనల్ లా స్కూల్స్ ఈ కోర్సులను అందిస్తున్నాయి. నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ కూడా వివిధ కోర్సులను అందిస్తోంది. ఫోరెన్సిక్ జస్టిస్ అండ్ పాలసీ స్టడీస్, పీజీ డిప్లొమా ఇన్ హ్యూమనటేరియన్ ఫోరెన్సిక్స్‌ని ఆఫర్ చేస్తోంది.

ఉద్యోగం: స్టేట్ ఫోరెన్సిక్ లేబరేటరీలు, కేంద్ర ప్రభుత్వ విభాగాలు అంటే సీబీఐ తదితరాలు, మెడికల్ కాలేజీల్లో వీరికి ఉపాధి లభిస్తుంది. కొన్ని పరిమితులతో ప్రైవేటు దర్యాప్తుల్లో పాల్గొనవచ్చు. కొంత అనుభవం గడించిన తరవాత ప్రైవేటు ప్రాక్టీస్ చేసుకోవచ్చు. ఐటీలో మాదిరిగా ఆరంభంలోనే కళ్లు చెదిరే ప్యాకేజీలు ఇందులో ఉండవు. స్కోప్ ఎంత ఉన్నప్పటికీ సంబంధిత టెక్నిక్స్, ఇంప్లిమెంటేషన్ అలవడ్డాకే మంచి మొత్తాలను అందుకునే అవకాశం లభిస్తుందనే విషయాన్ని ఇటు వైపు వచ్చే యువత గుర్తుంచుకోవాలి.

ఈ కోర్సులను అందిస్తున్న కొన్ని సంస్థలు

- గుజరాత్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ, గాంధీనగర్
- లోక్‌నాయక్ జేపీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్, న్యూఢిల్లీ
- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్, ముంబై
- ఐఎఫ్ఎస్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, పుణె
- ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్
- డాక్టర్ హరిసింగ్ గౌర్ విశ్వవిద్యాలయ్, సాగర్
- బుందేల్‌ఖండ్ యూనివర్సిటీ, ఝాన్సీ
- ఎమిటీ యూనివర్సిటీ
- యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్
- డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ యూనివర్సిటీ, ఆగ్రా
- లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ, పంజాబ్

ఎన్‌ఏడీపీలో పీజీడీఎం

నాగ్‌పూర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్షన్(ఎన్ఏడీపీ)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్(పీజీడీఎం)(బిజినెస్ మేనేజ్‌మెంట్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది రెండేళ్ల వ్యవధి గల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. ఏడాదికి రెండు చొప్పున మొత్తం నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. దీనికి ఏఐసీటీఈ గుర్తింపు ఉంది. ఈ ప్రోగ్రామ్ డిఫెన్స్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి ఉంటుంది. ఇందులో ప్రధానంగా డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అంశాలు బోధిస్తారు. ప్రోగ్రామ్‌లో భాగంగా థియరీ, ప్రాక్టికల్ తరగతులు; ఇండస్ట్రియల్ విజిట్‌లు, సెమినార్‌లు, కేస్ స్టడీస్, డిజర్టేషన్/ప్రాజెక్ట్ వర్క్‌లు, ఇంటర్న్‌షిప్‌లు ఉంటాయి. డిఫెన్స్ ప్రొడక్షన్ విభాగాల్లో ఆసక్తి ఉన్నవారు, భారత సాయుధ దళాల్లో పనిచేస్తున్న ఆఫీసర్లు, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్నవారు, పీఎస్‌యూల ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చు. క్యాట్ వ్యాలిడ్ స్కోర్, అకడమిక్ మెరిట్, అనుభవం, స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్, గ్రూప్ డిస్కషన్/పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసి అడ్మిషన్స్ ఇస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ద్వితీయ శ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. రిజర్వ్‌డ్ వర్గాల అభ్యర్థులకు 45 శాతం మార్కులు చాలు. వయోపరిమితి నిబంధనలు లేవు. స్పాన్సర్డ్ అభ్యర్థులకు కనీసం అయిదేళ్ల అనుభవం ఉండాలి. క్యాట్ వ్యాలిడ్ స్కోర్ తప్పనిసరి.

- **ప్రోగ్రామ్ ఫీజు:** రూ.7,00,000
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 17
- **వెబ్‌సైట్:** www.ddpdoo.gov.in/units/nadp

నీలిట్‌లో ఇంటర్న్‌షిప్

హరిద్వార్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(నీలిట్)- ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఆర్నెల్ల వ్యవధి గల లెవెల్ 1-వర్క్ బేస్డ్ లెర్నింగ్ ప్రోగ్రామ్. హరిద్వార్‌లో 6, డెహ్రాడూన్‌లో 4 సీట్లు ఉన్నాయి. మహిళలు, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ కేటగిరీల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10,000ల స్టయిపెండ్ ఇస్తారు. హరిద్వార్ నీలిట్‌కు చెందిన సైంటిస్టులు, నిపుణులు మెంటార్లుగా వ్యవహరిస్తారు.

ఇంటర్న్‌షిప్ అంశాలు: ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, క్వాంటం కంప్యూటింగ్, అగ్‌మెంటెడ్ రియాలిటీ అండ్ వర్చువల్ రియాలిటీ, బ్లాక్ చెయిన్, వైర్‌లెస్ నెట్‌వర్క్స్, స్మార్ట్ మొబిలిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ ఫోరెన్సిక్స్, బిగ్ డేటా అనలిటిక్స్, డిజిటల్ ప్రిజర్వేషన్, క్లౌడ్ కంప్యూటింగ్, 3డీ ప్రింటింగ్, ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్, ఎమర్జింగ్ మెమరీ/స్టోరేజ్ టెక్నాలజీస్, మెషిన్ విజన్, సీపీయూ డిజైన్.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి బీఈ/బీటెక్(కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రానిక్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్) పూర్తిచేసిన వారు లేదా ప్రస్తుతం ఏడు/ఎనిమిది సెమిస్టర్లు చదువుతున్నవారు అప్లయ్ చేసుకోవచ్చు. ఎమ్మెస్సీ(ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రానిక్స్)/ఎంసీఏ ఉత్తీర్ణులు కూడా అర్హులే.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 31
- **వెబ్‌సైట్:** nielit.gov.in

ఐఐఎం కాశీపూర్‌లో పీహెచ్‌డీ

కాశీపూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రోగ్రామ్ వ్యవధి అయిదేళ్లు. జాతీయ పరీక్ష స్కోర్ లేదా బెంగళూరు ఐఐఎం నిర్వహించే ఐఐఎంబీ టెస్ట్ స్కోర్, పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ప్రోగ్రామ్‌కి 28 క్రెడిట్స్ నిర్దేశించారు.

స్పెషలైజేషన్‌లు: బిజినెస్ కమ్యూనికేషన్, ఎకనామిక్స్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ సిస్టమ్స్, మార్కెటింగ్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ అండ్ డెసిషన్ సైన్సెస్, ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ పాలసీ, స్ట్రాటజీ.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ప్రథమ శ్రేణి మార్కులతో ఏదేని మాస్టర్స్ డిగ్రీ/ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డిగ్రీ/సీఏ/సీఎంఏ/సీఎస్ ఉత్తీర్ణులు; బీఈ/బీటెక్/బీఆర్క్ పూర్తిచేసినవారు అప్లయ్ చేసుకోవచ్చు. జీమ్యాట్/జీఆర్ఈ/క్యాట్/గేట్ వ్యాలిడ్ స్కోర్ లేదా జేఆర్ఎఫ్ నెట్ అర్హత తప్పనిసరి. లేదంటే ఐఐఎంబీ టెస్ట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 29
- **వెబ్‌సైట్:** iimkashipur.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/t8cTxZkలో చదవండి.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్



జెండా ఊపి 2కే రన్ ప్రారంభిస్తున్న సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్, రవిబాబు, జశ్వంతరరావు తదితరులు

తెనాలి రూరల్, జనవరి 24: ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు కీలకమైనదని ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకుని మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడం భారతీయులుగా మనందరి బాధ్యతని సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్ అన్నారు. జాతీయ ఓటర్స్‌డేను పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం నుంచి కబేళా వంతెన వరకూ విద్యార్థులు, ప్రజలతో కలిసి 2కే రన్ నిర్వహించారు. సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్ 2కే రన్‌ను జెండాఊపి ప్రారంభించారు. మునిసిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరరావు, తహసీల్దార్ రవిబాబుల పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాకుమాను శంకరుని ధర్మసత్రం సేవలు అభినందనీయం

● ఎమ్మెల్యే శివకుమార్



కాకుమాను శంకరుని ధర్మసత్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, శ్రావణ్‌కుమార్ తదితరులు

తెనాలి రూరల్, జనవరి 24: పేదల పాలిట వరంలా కాకుమాను శంకరుని ధర్మసత్రం అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, టీడీపీ సీనియర్ నాయకులు అన్నాబత్తుని శ్రావణ్‌కుమార్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని బోసరోడ్డులోని కాకుమాను శంకరుని ధర్మసత్రం నూతన భవనాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అన్నాబత్తుని శ్రావణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్‌చేసి సత్రాన్ని ప్రారంభించారు. వ్యవస్థాపక కుటుంబసభ్యులు కాకుమాను శరత్‌బాబు, డీవో పానకాలరావు, ఉయ్యూరు రాజేంద్రప్రసాద్, డాక్టర్ కొత్త శివరామకృష్ణప్రసాద్, జాలాది శ్రీనివాస్, రాచాబత్తుని బ్రహ్మం, సీహెచ్ సతీష్, కె.నరేంద్ర పాల్గొన్నారు.

బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

● ఐఎంఏ డాక్టర్ విజయలక్ష్మి

తెనాలి రూరల్, జనవరి 24: బాలికల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని ఐఎంఏ తెనాలి శాఖ అధ్యక్షురాలు డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఐఎంఏ కార్యాలయంలో బాలికల సంరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, ఆరోగ్యసూత్రాలతో కూడిన కరపత్రాలను అసోసియేషన్ సభ్యులు డాక్టర్ పవని ప్రియాంక, డాక్టర్ శ్యాంప్రసాద్ పలువురు సభ్యులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

● మండలంలోని హాఫ్‌పేటలో జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని చైల్డ్‌రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ - క్రాప్ ఆధ్వర్యంలో బాలికలను రక్షించుకుందాం.. వారి హక్కులను కాపాడుకుందాం అంటూ పోస్టర్లను ఆవిష్కరించారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

● చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్

పెదకాకాని, జనవరి 24: ఏసు క్రీస్తు బోధనలు ఆచరణీయమని వీవీఐటీ కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. నంబూరులోని ఏసు పవిత్ర హృదయ పుణ్యక్షేత్రంలో జరుగుతున్న దశాబ్ది మహోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. తొలుత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిపించిన అనంతరం మాట్లాడుతూ సమాజంలో శాంతి స్థాపనకు ఏసుక్రీస్తు తమ సందేశాల ద్వారా ప్రజల్లో చైతన్య నేను తెచ్చారన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు కూచిపూడి మోహన్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

వీరయ్య చౌదరి ఆశయాలను కొనసాగిస్తాం

● ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్





నారాకోడూరులో పరిటాల రవి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నరేంద్ర కుమార్, రామాంజనేయులు తదితరులు, వడ్లమూడిలో అన్నదానం చేస్తున్న నరేంద్ర కుమార్

పొన్నూరు టౌన్, చేబ్రోలు, జనవరి 24: తన తండ్రి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి వారసత్వంగా వదిలివెళ్లిన ఆశయాలను కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో బుధవారం మాజీమంత్రి ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి, పరిటాల రవి వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. మండల పరిధిలోని చింతలపూడిలో వీరయ్య చౌదరి స్మృతి వనం వద్ద కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్, వీరయ్య చౌదరి విగ్రహాలకు మాజీ ఐఏఎస్ అధికారి రామాంజనేయులు, నరేంద్ర కుమార్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోని డీవీసీ కల్యాణ మండపంలో, పట్టణంలోని నిడుబ్రోలులో జాగర్లమూడి సుధీర్ ఆధ్వర్యంలో, పట్టణంలోని కూరగాయల మార్కెట్ సెంటర్ వద్ద వీరయ్య చౌదరికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు, కూరగాయల వర్తక సంఘాల నాయకులు, ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. సభలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేసిన సీనియర్ కార్యకర్తలను సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి నరేంద్ర కుమారులు దుశ్శాలువాలతో సత్కరించి, ఆర్థికసాయాన్ని అందించారు. ఉత్తమ కార్యకర్తల అవార్డులను ప్రదానం చేసారు. అలాగే చేబ్రోలు టీడీపీ కార్యాలయంలో, నారాకోడూరు వీరయ్య చౌదరి స్మృతి స్థూపంవద్ద నరేంద్ర కుమార్, సీతరామాంజనేయులు నివాళులు అర్పించారు. నారాకోడూరు గ్రామ కూడలిలో జరిగిన వర్ధంతి వేడుకలో వీరయ్య చౌదరి పరిటాల రవిలకు నివాళులు అర్పించి అన్నదానం చేసారు. అనంతరం కాకాని వెంకట రత్నం, పశుదాణా కర్మాగారం, డివిసి హాస్పటల్ వడ్లమూడి సంగం డెయిరీలో జరిగిన కార్యక్రమాలో నరేంద్ర కుమార్ జ్యోతిర్మయి, సంగం డెయిరీ ఎండీ పి.గోపాళ్ల కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. సంగం డెయిరీ ప్రాంగణంలో జిల్లాలోని మరణించిన పాల రైతుల కుటుంబాలకు డీవీసీ అభయ పథకం ద్వారా మంజూరైన ఆర్థిక పరిహారాన్ని నరేంద్ర కుమార్ పంపిణీ చేశారు.

405 మందికి ఉచిత వైద్య పరీక్షలు

డీవీసీ హాస్పటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో జరిగిన వైద్య శిబిరంలో 405మందికి ఉచిత వైద్య సేవలను అందించారు. హాస్పటల్ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో గుండె, ఎముకలు, గైనకాలజీ వంటి పలు వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఎండీ ధూళిపాళ్ళ జ్యోతిర్మయి చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో చేబ్రోలు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పాల్గొని వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పరిటాల

పట్టణ టీడీపీ అధ్యక్షుడు హరిప్రసాద్



పరిటాల రవీంద్ర చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హరిప్రసాద్, రమ్య, పార్టీ శ్రేణులు

తెనాలి రూరల్, జనవరి 24: అన్న అంటే ముందుండి సాయమందించే మంచి మనస్సు దివంగత పరిటాల రవీంద్రది.. ఆయన శారీరకంగా లేకపోయినా ఆయన చేసిన మంచి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని పట్టణ టీడీపీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ చెప్పారు. బుధవారం టీడీపీ నాయకులు, మాజీ మంత్రి దివంగత పరిటాల రవీంద్ర 19వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణ టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పరిటాల రవీంద్ర పేదలకు తన సొంత ఖర్చులతో వివాహం చేయించిన తీరును ఆయన చేసిన పలు సేవలను మననం చేసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బోయపాటి అరుణ, దివి అనిత, కామేశ్వరి, మీనాకుమారి శ్యామ్, వేణు, గిరి, సుధాకర్, ఎ.వెంకటేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్, ఎం.దుర్గ, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, జొన్నాదుల మహేష్, మల్లవరపు విజయ్‌కుమార్, పలువురు పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

● పెదకాకాని: మండల కేంద్రమైన పెదకాకాని మండల టిడిపి పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ మంత్రులు పరిటాల రవీంద్ర, ధూళిపాళ్ల వీరయ్య చౌదరిల వర్ధంతిని బుధవారం నిర్వహించారు. వారి చిత్రపటాల వద్ద నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నిబద్ధత కలిగిన నాయకుడు గడవర్తి


మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



సుబ్బయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పార్టీ శ్రేణులు

తెనాలి రూరల్, జనవరి 24: తెలుగుదేశం పార్టీలో నిబద్ధత కలిగిన నాయకుడిగా దివంగత గడవర్తి సుబ్బయ్య చివరివరకూ నిలిచారని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ టీడీపీ సీనియర్ నాయకుడు దివంగత గడవర్తి సుబ్బయ్య సంస్మరణ సభకు టీడీపీ శ్రేణులతో కలిసి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ హాజరై సుబ్బయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మంచి వ్యక్తిత్వం.. మాటమీద నిలబడే తత్వం, దయాగుణంతో తెలుగుదేశం పార్టీ కోసం ఆయన అహర్నిశలు కృషి చేశారని చివరి నిమిషం వరకూ కూడా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాడని సుబ్బయ్య లేని లోటు ఎన్నటికీ తీరనిదన్నారు. ఆయన లేరన్న విషయాన్ని ఊహించుకుంటేనే గుండెబరువెక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి: ఎమ్మెల్యే శివకుమార్



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్ తదితరులు

తెనాలి రూరల్, జనవరి 24: ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఆపదలో ఉన్న వారికి చేతనైన సాయం అందించే మంచి మనస్సు కలిగిన వ్యక్తి దివంగత గడవర్తి సుబ్బయ్య అని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ దివంగత గడవర్తి సుబ్బయ్య సంస్మరణసభ ఆయన స్వగృహంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే శివకుమార్ హాజరై దివంగత సుబ్బయ్య చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించి ఆయన చేసిన సేవలను మననం చేసుకున్నారు. పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థి రోశయ్య అయితే ఓడిద్దాం

● ముక్కుమ్మడిగా రాజీనామా చేద్దామని వైసీపీ నాయకుల నిర్ణయం

పెదకాకాని, జనవరి 24: వచ్చే ఎన్నికల్లో పొన్నూరు వైసీపీ అభ్యర్థిగా మళ్లీ రోశయ్యను పార్టీ అధిష్టానం ఎంపిక చేస్తే ఓడించి తీరుదామని పెదకాకాని మండలం వైసీపీ నాయకులు తీర్మానించారు. గత రాత్రి పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలానికి చెందిన వైసీపీ నాయకులు సుమారు 70మంది కంతేరు అడ్డరోడ్డులోని ఒక హోటల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. అధిష్టానం మన మాట కాదని రోశయ్యను అభ్యర్థిగా ప్రకటిస్తే మూకుమ్మడిగా పార్టీకి రాజీనామాచేసి, టీడీపీలోకి వెళ్ళిపోదామని వైసీపీ నాయకులు నిర్ణయించుకున్నారు. అక్రమకేసులు, రౌడీషీట్స్ పెట్టి వేధించిన రోశయ్యకే... మళ్ళీ టిక్కెట్ ఇస్తే ఇక మనదారి మనం చూసుకోవడమే బెటర్ అని వారు నిర్ణయించారు.

నిన్ను గెలిపించి తప్పుచేశాం

పెదకాకాని మండల పరిధిలోని గ్రామాల వైసీపీ నాయకులంతా రహస్య సమావేశం ఏర్పాటు చేసుకున్నారనే విషయం తెలుసుకున్న రోశయ్య, ఆ మీటింగ్‌లో ఉన్న ఒక వైసీపీ నాయకుడికి ఫోన్‌చేసి 'ఏంట్రా మీటింగ్ పెట్టారు? నేను ఏం తప్పు చేశానని నాకు వ్యతిరేకంగా ఇలా చేస్తున్నారు?' అని అనగా, దానికి ఆ వైసీపీ నాయకుడు 'నువ్వేం తప్పు చేయలేదయ్యా, నిన్ను గెలిపించి మేమే తప్పుచేశాం' అంటూ సీరియస్‌గా ఫోన్ పెట్టేయటం కొసమెరుపు.

వీవీఐటీలో 'భవిష్యత్ భవన నిర్మాణంపై సదస్సు

పెదకాకాని, జనవరి 24: వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని సివిల్ ఇంజనీరింగ్‌కు చెందిన నిర్మాణభ్రష్ట విద్యార్థి విభాగం అధ్వర్యంలో భవిష్యత్ భవన నిర్మాణం మరియు రూపకల్పన 'బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యవక్తగా ఆస్ట్రేలియాకు చెందిన ఏసీఈ బీఐఎం సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, డైరెక్టర్ డాక్టర్ సుధీర్‌నాద్ బుడ్డీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్‌నాద్ మాట్లాడుతూ నిర్మాణ సమయంలో వ్యర్థాలను తగ్గించి భవనాల నాణ్యత, సామర్థ్యాల పెరుగుదలకు బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బీమ్) సాంకేతికత దోహదపడుతుందని వివరించారు. సాంకేతికత ద్వారా నిర్మాణ సమయంలో కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించవచ్చని, డిజైన్ దశలో విద్యుత్, నీటి వినియోగం తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్.కుమారస్వామి, డీన్‌అఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ యూనివర్సిటీలో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరంను పరిశీలిస్తున్న డాక్టర్ లావు రత్తయ్య

గుంటూరు (విద్య), జనవరి 24: రక్తదానం ప్రాణదానంతో సమానమని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్ కుమార్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, జీజీహెచ్ గుంటూరు, నీడ్స్ బ్లడ్ బ్యాంక్‌ల సంయుక్త ఆధ్వర్యంలో చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వై.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తాము రక్తదానం చేయడంతోపాటు వారి మిత్రులను ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ రక్తదానం చేశాక శరీరం తాను కోల్పోయిన రక్తాన్ని 48గంటల్లోగా తిరిగి భర్తీ చేసుకుంటుందని, రక్తదానంపై అపోహలను వీడాలని సూచించారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు పాల్గొన్నారు.

ఆసరా పథకం లబ్ధిదారుల చెక్కుల విడుదల

కొల్లిపర, జనవరి 24: మండల కేంద్రం కొల్లిపర అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా పథకం నాల్గో విడత లబ్ధిదారుల చెక్కుల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శివకుమార్ స్థానిక నాయకులతో కలిసి డ్వాక్రా చెక్కును విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, సర్పంచ్ పిల్లి రాధిక, తెనాలి మార్కెట్‌యార్డు చైర్మన్ అవుతు సీత, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి, వైసీపీ కన్వీనర్ అవుతు పోతిరెడ్డి, ఏఆర్ఆర్ కళాశాల కార్యదర్శి బొమ్మారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సోలార్ కిట్ల పంపిణీ

తెనాలి రూరల్, జనవరి 24: మండలంలోని జగ్గడిగుంటపాలెం పద్మశాలీయ కమ్యూనిటీ హాల్లో జాతీయ చేనేత అభివృద్ధి పథకం ద్వారా విడుదలైన సోలార్ విద్యుత్ దీపాలను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో ఆర్‌డీడీ వినజ, విశ్వనాదం, భీమయ్య, సి.శ్రీనివాసరరావు, కృష్ణారెడ్డి, బి.దుర్గా, రామాంజనేయులు, కె.బాలాజీ, గోలి లక్ష్మీనారాయణ, కె.క్రాంతికుమార్, భద్రావతి, బట్టునాగేశ్వరరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో కూడా సత్తాచాటాలి

● ఎమ్మెల్యే శివకుమార్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే శివకుమార్ తదితరులు

తెనాలి రూరల్, జనవరి 24: రాష్ట్రంలోని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా సత్తాచాటి దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. బుధవారం పట్టణంలోని వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల గ్రౌండ్‌లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న నియోజవర్గస్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి క్రీడలు ఆడేందుకు వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జడ్పీటీసీ పిల్లి ఉమాప్రణతి, పలువురు కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆసరాతో మహిళలకు అండగా నిలిచాం: ఎమ్మెల్యే

తెనాలి రూరల్, జనవరి 24: మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తమ ప్రభుత్వం వైఎస్ఆర్ ఆసరా పథకంతో వారికి అండగా నిలిచిందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. బుధవారం పట్టణంలోని కొత్తపేట రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన ఆసరా 4వ విడత నిధుల చెక్కు విడుదల కార్యక్రమానికి ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చెక్కును విడుదల చేశారు. మునిసిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ ఎం.జశ్వంతరావు, పలువురు కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.